teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 386 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 30 మే 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## రోడ్డెక్కిన సమ్మక్క సారలమ్మ ఆలయ పూజారులు

**నల్ల బ్యాడ్జీలతో ఆలయం ఎదుట నిరసన**

**ధార్మిక భవనాన్ని ఆలయానికే కేటాయించాలని డిమాండ్**




తాడ్వాయి, మే 29 (తీన్మార్ న్యూస్): మేడారం సమ్మక్క - సారలమ్మ ఆలయ పూజారులు రోడ్డెక్కారు. బుధవారం మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలతో ఆలయం ఎదుట నిరసన తెలిపారు. వరంగల్ పట్టణంలోని ధార్మిక భవనాన్ని ఆలయానికి కేటాయించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్

మిగతా 2 లో

# కులగణనకు కసరత్తు





**చేపట్టేందుకు బీసీ వెల్ఫేర్ అధికారులు సిద్ధం**

**ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఖరారుకానున్న గైడ్‌లైన్స్**

**బీసీ, ప్రజా సంఘాలు, పార్టీల నుంచి అభిప్రాయ సేకరణలు**

రాష్ట్రంలో కులగణన చేపట్టేందుకు బీసీ వెల్ఫేర్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత గైడ్‌లైన్స్ ఖరారు చేయనున్నారు. అంతకంటే ముందు బీసీ, ప్రజాసంఘాలు, పార్టీల నుంచి సలహాలు, సూచనలు తీసుకోనున్నారు. మరో వారం రోజుల్లో ఎన్నికల కోడ్ ముగియనున్న నేపథ్యంలో అప్పటి వరకు గ్రౌండ్ వర్క్ పూర్తి చేయాలని అధికారులు భావిస్తున్నారు.

తెలంగాణ బ్యూరో, మే 29 (తీన్మార్ న్యూస్): ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత సీఎం రేవంత్ రెడ్డితో మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశమై గైడ్ లైన్స్ పై చర్చించనున్నట్టు తెలిసింది. అన్ని అనుకున్నట్టు జరిగితే జులైలో కులగణన ప్రారంభమయ్యే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. కులగణన కోసం అధికారులకు ట్రైనింగ్ ఇచ్చే అంశాన్ని కూడా ప్రభుత్వం

మిగతా 2 లో



## అమిత్ షా, డీజీపీ లకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

**బెదిరింపు కాల్స్ నేపథ్యంలో ఆయన ఫిర్యాదు**

.. వివరాలు 2లో




## పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డుల దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్ జిల్లా యువజన, క్రీడా అధికారి ఎస్. సుధాకర్ రావు**

.. వివరాలు 2లో



## గుండు చేసుకున్నంత మాత్రాన ఆర్ఎస్పీ అంబేద్కర్ అయిపోడు

**దళితులు ఆయన మాట నమ్మెదని ఎమ్మెల్యే నాగరాజు వాఖ్యలు**

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు మాస్ సెటైర్**

.. వివరాలు 2లో




# రాష్ట్రంలో రెక్కలు విప్పిన ఏసీబీ

**స్థాయి ఏదైనా.. అడ్డంగా దొరకపట్టుటకు అడుగులు**

**అవినీతి అంతం ఏసీబీ పంతంగా కార్యాచరణ**

**కొత్త ప్రభుత్వంలో సుమారు అరవై కేసులు నమోదు**



తెలంగాణ బ్యూరో, మే 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి ఆకాశాన్నంటితే పదేళ్ల తర్వాత అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అదే అవినీతిని పాతాళంలో తొక్కేయడానికి పావులు కదుపుతోంది. కెసీఆర్ ప్రభుత్వం కూలిపోవడానికి ప్రధాన కారణాల్లో అవినీతి ఒకటి అని చెప్పవచ్చు. ఎంఎల్సి కొనుగోళ్ల కేసులో రేవంత్ రెడ్డిని ఇరికించి చుక్కలు చూపించిన కెసీఆర్ ప్రభుత్వం హాయంలో అధికారులు అవినీతికి పాల్పడి కెసీఆర్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొచ్చారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అవినీతి నివారణ కోసం

మిగతా 2 లో



## రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర చిహ్నంలో మార్పులు


**త్యాగాలు, పోరాటాలను స్ఫురించేలా చిహ్నం, గేయం**

**సంగీత దర్శకుడిగా కీరవాణి ఎంపిక అందెశ్రీ నిర్ణయమే**

**కోదండరాంకు ఉత్సవాల ఆహ్వానితుల జాబితా బాధ్యత**

హైదరాబాద్, మే 29 (తీన్మార్ న్యూస్) రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర అధికారిక చిహ్నంలో మార్పులు చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాకతీయ కళాతోరణం కూడా రాచరిక చిహ్నమేనని చెప్పారు. మంగళవారం ఆయన ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, కేసీ వేణుగోపాల్ తదితరులను కలిశారు. జూన్ 2న నిర్వహించే దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొనాలని వారిని ఆహ్వానించారు. అనంతరం మీడియాతో

మిగతా 2 లో




## ప్రజారోగ్య శాఖపై రాష్ట్ర సర్కారు ఫోకస్

**డైరెక్టర్ సహా అందర్నీ మార్చే యోచనలో ప్రభుత్వం**

**పలు ఆఫీసుల్లో ఏండ్లుగా తిష్టవేసిన అధికారులు**

ప్రజారోగ్య శాఖలో జరుగుతున్న అవినీతిపై రాష్ట్ర సర్కారు ఫోకస్ పెట్టింది. ఇటీవల వరుసగా డీఎంహెచ్‌వోలు, ఇతర ఉన్నతాధికారులపై అవినీతి, లైంగిక వేధింపుల ఆరోపణలు రావడంతో ప్రభుత్వం అలర్ట్ అయింది. ఎన్నికల కోడ్ తర్వాత మొత్తం వ్యవస్థను ప్రక్షాళన చేయాలని నిర్ణయించింది.

హైదరాబాద్, మే 29 (తీన్మార్ న్యూస్):ఆరోగ్యశాఖ డైరెక్టర్ సహా అన్ని జిల్లాల డీఎంహెచ్‌వోలు, డీఎంహెచ్‌వో ఆఫీసుల్లో ఏండ్లుగా తిష్టవేసి అవినీతికి పాల్పడుతున్న అధికారులు, సిబ్బందిపై బదిలీ వేటు వేయాలని యోచిస్తోంది. హెల్త్ డైరెక్టరేట్ హెడ్ ఆఫీసులోనూ కొంత మంది అధికారులు ఏండ్లుగా పాతుకుపోయి, అవినీతి, లైంగిక వేధింపులకు పాల్పడుతున్నట్టు సర్కార్ గుర్తించింది. ఈ నేపథ్యంలో

మిగతా 2 లో

## జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్

**నియమాలు ఉల్లంఘిస్తే భారీ ఎత్తున జరిమానాలు**

తెలంగాణ బ్యూరో, మే 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్ అమల్లోకి రానున్నాయి. నియమాలు ఉల్లంఘిస్తే భారీ ఎత్తున జరిమానాలు చెల్లించాల్సి వస్తుంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా మీ పర్సు ఖాళీ అవ్వడం ఖాయం అంటున్నారు. ఇకపై అతి వేగంతో వాహనం

మిగతా 2 లో



## రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా..లేదా..



**విత్తనాల కోసం రైతులకు ఏమిటీ వెతలు**

**ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు, విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు**

**ట్విట్టర్ వేదికగా ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు**

.. వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ లో బీఆర్ఎస్ వ్యతిరేకులే టార్గెట్

**ఎన్నికల టైమ్‌లో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు**

**టాస్క్ ఫోర్స్ ఒత్తిడితో బీఆర్ఎస్ కోసం రూ.13 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు**

**భుజంగరావు, తిరుపతన్న స్టేట్‌మెంట్స్‌లో సంచలన విషయాలు**



తెలంగాణ బ్యూరో, మే 29 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. బీఆర్ఎస్ వ్యతిరేకులే టార్గెట్‌గా గత ప్రభుత్వ పెద్దలు చేసిన కుట్రలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయి. రాష్ట్రంలో బీఆర్ఎస్ ను మూడోసారి అధికారంలోకి తేవడమే లక్ష్యంగా ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేయించినట్టు వెల్లడైంది. సొంత పార్టీ నేతలతో పాటు ప్రతిపక్ష లీడర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, హైకోర్టు జడ్జిలు,

మిగతా 2 లో

## రాష్ట్రంలో రెక్కలు విప్పిన ఏసీబీ

**మొదటి పేజీ తరువాయి**

ఫోకస్ పెట్టింది. బిల్ కలెక్టర్ నుంచి ఏసీపీ వరకూ ఎవరైనా లంచం తీసుకున్నారని ఫిర్యాదు వచ్చినా, తీసుకుంటున్నారని సమాచారం వచ్చినా ఏసీబీ అధికారులు వదిలి పెట్టడం లేదు. ట్రాప్ చేసి పట్టేసుకుంటున్నారు. హెచ్ఎండీఏ మాజీ డైరక్టర్ బాలకృష్ణ , ఏసీపీ ఉమామహేశ్వర్ రావు లాంటి పెద్ద చేపల్ని పట్టుకుని జైలుకు పంపిన ఏసీబీ చిన్న చిన్న లంచాలే కదా అని కింది స్థాయి వారిని ఉపేక్షించడం లేదు. అవినీతి అనే క్యాన్సర్ ను మొదలకంటా తుడిచేయాల్సిందేనన్న ఉద్దేశంతో అందర్నీ ప ట్టేసుకుంటున్నారు. ఆదిలాబాద్ నుంచి ఎల్బీనగర్ వరకు ఏ మున్సిపాలిటీలో అయినా లంచం తీసుకుంటున్నారని సమాచారం వస్తే పట్టేసుకుంటున్నారు. తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత కనీసం అరవై కేసుల్ని ఏసీబీ అధికారులు నమోదు చేశారు. ఎంత మొత్తం అవినీతి అని కాదు.. లంచం అనే మాట వినిపిస్తే దూకుడుగా వెళ్లి అవినీతి పరుల్ని పట్టుకుంటున్నారు. గత ఐదేళ్లుగా ఏసీబీ నిద్రావస్థలోనే ఉంది. అడపాదడపా దాడులు చేయడం తప్ప సంచలనాత్మకంగా ఎవర్నీ పట్టుకోలేకపోయారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏసీబీ డీజీగా సీవీ ఆనంద్ ను నియమించారు. ఆయన సిన్సియారిటీ గురించి పోలీసు వ్యవస్థలో అందరికీ తెలుసు. సీవీ ఆనంద్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఏసీబీ ఇమేజ్ మారిపోయింది. ముందు ముందు ఇంకెన్ని సంచలన కేసులు వెలుగులోకి తెస్తుందో కానీ.. ఇప్పటికి మాత్రం ఏసీబీ అంటే ఉద్యోగులు హడలి పోతున్నారు. లంచాల ప్లాన్లు ఉంటే ఇప్పుడే వద్దనుకుంటున్నారు.

## అమిత్ షా, డీజీపీ లకు బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ

హైదరాబాద్, మే 29 (తీన్మార్ న్యూస్): కేంద్ర హోంమంత్రి అమిత్ షా, తెలంగాణ డీజీపీ రవిగుప్తాకు గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ రాశారు. బుధవారం బెదిరింపు కాల్స్ నేపథ్యంలో ఆయన ఫిర్యాదు చేశారు. పదే పదే తనకు వస్తోన్న బెదిరింపు కాల్స్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, ఈ ఉదయం రాజాసింగ్‌కు బెదిరింపు కాల్స్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ విషయాన్ని స్వయంగా రాజాసింగే సోషల్ మీడియా వేదికగా తెలియజేశారు. పలు అంతర్జాతీయ నెంబర్ల నుంచి బెదిరింపు కాల్స్ వస్తున్నాయంటూ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. బెదిరింపు కాల్స్ తనకు కొత్త కాదని గతంలో ఎన్నో ఫిర్యాదులు చేసినా పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఒక బాధ్యతగల పౌరుడిగా తనకు వస్తున్న బెదిరింపు కాల్స్ గురించి పోలీసుల దృష్టికి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. తాజాగా ఏయే నెంబర్ల నుంచి తనకు ఫోన్లు వస్తున్నాయనే విషయాన్ని రాజాసింగ్ తెలిపారు. అనంతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెంబర్‌ను బెదిరింపులకు పాల్పడుతున్న వారికి ఇచ్చినట్లు వెల్లడించారు.

## పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డుల దరఖాస్తులకు నోటిఫికేషన్ విడుదల

హైదరాబాద్, మే 29 (తీన్మార్ న్యూస్): పద్మశ్రీ, పద్మ విభూషణ్ అవార్డులకు దరఖాస్తుల నోటిఫికేషన్ విడుదలైంది. వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన వారు దరఖాస్తు చేసుకోవాలని హైదరాబాద్ జిల్లా యువజన, క్రీడా అధికారి ఎస్. సుధాకర్ రావు తెలిపారు. ఈ దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు.. ఈ నెల 31వ తేదీ సాయంత్రం 5 గంటల్లోగా జిల్లా యువజన, క్రీడా అధికారి కార్యాలయం, 8-303, థర్డ్ ఫ్లోర్, స్నేహ సిల్వర్ జూబ్లీ భవన్ కలెక్టరేట్ కాంప్లెక్స్ లక్డీకాపూల్, హైదరాబాద్ కార్యాలయంలో నాలుగు సెట్‌ల దరఖాస్తులను సమర్పిచాలని ఆయన తెలిపారు. కాగా కేంద్ర ప్రభుత్వం వివిధ రంగాల్లో అందించిన సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం ఈ పద్మ శ్రీ, పద్మ విభూషణ్ అవార్డులను అందిస్తుంది. ఈ క్రమంలో 2024 సంవత్సరానికి గాను టాలీవుడ్ మెగా హీరో చిరంజీవికి కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ అవార్డును ప్రకటించిన విషయం తెలిసిందే.

## గుండు చేసుకున్నంత మాత్రాన ఆర్ఎస్పీ అంబేద్కర్ అయిపోడు

వర్ధన్నపేట, మే 29 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు మాస్ సెటైర్ వేశారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గుండు చేసుకున్నంత మాత్రాన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అంబేద్కర్ అయిపోడని ఎద్దేవా చేశారు. దయచేసి దళితులు ఎవరూ ఆయన మాట నమ్మొదని ఎమ్మెల్యే కోరారు. దళితులను ఆదుకుని అక్కున చేర్చుకునే పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాగా, తెలంగాణ బీఎస్పీ చీఫ్‌గా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఇటీవల ఆ పదవికి, ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. బీఎస్పీకి గుడ్ బై చెప్పిన ఆర్ఎస్పీ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఎస్పీ అధ్యక్షుడిగా బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ ఫ్యామిలీపై విరుచుకుపడిన ప్రవీణ్ కుమార్.. చివరికి తిరిగి ఆ పార్టీలోనే చేరడంతో తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నారు.

## జూన్ 1 నుంచి కొత్త ట్రాఫిక్ రూల్స్

**మొదటి పేజీ తరువాయి**

నడుపుతూ, పోలీసులకు దొరికితే రూ.1,000-రూ.2,000 దాకా ఫైన్ కట్టాల్సి ఉంటుంది. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికిల్ నడిపితే రూ.500 జరిమానా వేస్తారు. మైనర్ వాహనం నడిపితే రూ.25 వేలు జరిమానా విధిస్తారు. అంతేకాదు మైనర్‌కి 25 ఏళ్ల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండా ఆంక్షలు విధిస్తారు. ఇందుకోసం ఎంవీఐ చట్టంతోపాటూ పోలీస్ యాక్ట్ ప్రకారం శిక్షలు అమలు చేసేందుకు రెడీ అవుతున్నారు. ఇది వరకు డ్రైవింగ్ లైసెన్స్ పొందడం చాలా కష్టమయ్యేది. ఆర్టీఓ ఆఫీసుల చుట్టూ తిరగాల్సి వచ్చేది. ఐతే ఇటీవల కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలోని రోడ్డు రవాణా సంస్థ జారీ చేసిన రూల్స్ ప్రకారం.. ఇక మీదట ప్రైవేటు డ్రైవింగ్ సంస్థలే డ్రైవింగ్‌కు సంబంధించి టెస్టులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేస్తాయి. దీని ఆధారంగా డ్రైవింగ్ లైసెన్స్ కోసం అప్లై చేసుకోవచ్చు. అప్పుడు ఆర్టీవో ఆఫీసుకు వెళ్లే పని లేకుండా ఎలాంటి టెస్ట్ లేకుండా డ్రైవింగ్ లైసెన్స్ పొందవచ్చు. అయితే ఇలా డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేసే సంస్థలకు సంబంధించి కూడా కేంద్ర రోడ్డు రవాణా సంస్థ కొన్ని మార్పులు చేసింది. ఇక మీదట ఫోర్ వీల్ డ్రైవింగ్ టెస్ట్ చేసే సంస్థకు 3 ఎకరాల భూమి ఉండాలి. అక్కడ డ్రైవింగ్ టెస్ట్ నిర్వహించడానికి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాట్లు చేసి ఉండాలి. అలానే డ్రైవింగ్ ట్రైనింగ్ ఇచ్చేవారు సైతం హైస్కూల్ చదువు పూర్తి చేయడమే కాక డ్రైవింగ్‌లో 5 ఏళ్ల అనుభవం ఉండాలి. అంతేకాక వారికి బయో మెట్రిక్ టెక్నాలజీపై అవగాహన కలిగివుండాలి. లైట్ వెహికిల్ డ్రైవింగ్ ట్రైనింగ్ 4 వారాలు ఉండాలి. కనీసం 29 గంటల ట్రైనింగ్ ఉండాలి. ఇందులో 21 గంటలు ప్రాక్టికల్, 8 గంటలు థియరీ ఉండాలి. ఇలాంటి రూల్స్ అన్నీ పాటించే సంస్థలు మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ జారీ చేయాల్సి ఉంటుంది. కనుక వాహనదారులు రోడ్డు మీదకు వచ్చే ముందు ఒకటికి పది సార్లు చెక్ చేసుకుని అన్ని సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకుని బయటకు రావాలి అంటున్నారు.

## కొనసాగుతున్న మేడిగడ్డ బ్యారేజ్ మరమ్మతు పనులు

### వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు

### పనులను పర్యవేక్షించిన భారీ నీటిపారుదల శాఖ ఈఈ



జయశంకర్ భూపాలపల్లి మే 29 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ (లక్ష్మి) బ్యారేజ్ మరమ్మతు పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులను బుధవారం భారీ నీటిపారుదల శాఖ ఈఈ తిరుపతిరావు పర్యవేక్షించారు. పనుల తీరుపై అధికారులతో చర్చించారు. బరాజ్‌లోని ఏడో బ్లాక్‌లో కుంగిన పియర్ ఖాళీ ప్రదేశాలతో గ్రౌటింగ్ చేసేందుకు ప్రారంభించిన బోర్ హోల్ పనులు, 20, 21 గేట్ కట్టింగ్, బరాజ్ దిగువన వరద ఉధృతితో ఎలాంటి ప్రభావం లేకుండా ఉండేందుకు ఇసుకలో కాపర్ షీట్ ఫైల్స్‌లను యంత్రాల సాయంతో అమర్చుతున్నారు. వరద నీటితో ఇబ్బందులు లేకుండా ఉండేందుకు బ్యారేజ్ ఎనిమిదో బ్లాక్ వరకు వరద నీటి ప్రవాహం రాకుండా మట్టి కరకట్ట పనులు జరుగుతున్నాయి. బ్యారేజ్ దిగువన సీసీ బ్లాక్ అమర్చుతున్నారు. అప్‌స్టీమ్, డౌన్ స్టీమ్‌లో వరద నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న ఇసుక, రాళ్లను తొలగిస్తున్నారు.

# కులగణనకు కసరత్తు



**మొదటి పేజీ తరువాయి**

పరిశీలిస్తున్నదని ఉన్నతాధికారులు అంటున్నారు. కులగణనకు తక్కువే టైమ్ పడుతుందని, అయితే అంతకుముందు చేయాల్సిన ప్రాసెస్ కే ఎక్కువ టైమ్ పడుతుందని పేర్కొంటున్నారు.

**అందరి అభిప్రాయాలతో ముందుకు**

మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కులగణన చేపట్టాల ని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. దీనిపై జీవో కూడా విడుదల చేసింది. రూ.150 కోట్లు విడుదల చేసేందుకు పరిపాలన అనుమతులు ఇచ్చింది. దీంతో కులగణన ప్రక్రియపై బీసీ వెల్ఫేర్ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత గైడ్ లైన్స్ ఖరారు చేస్తామని, అంతకంటే ముందు బీసీ సంఘాలు, ప్రజాసంఘాలు, పార్టీలు, మేధావులు, ప్రొఫెసర్ల సలహాలు తీసుకుంటామని చెబుతున్నారు. 2014లో అప్పటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేపట్టింది. కానీ ఆ వివరాలను అధికారికంగా వెల్లడించలేదు. సమగ్ర కుటుంబ సర్వే వివరాలను విడుదల చేయాలని బీసీ సంఘాలు, పార్టీలు కోరినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో అందరి సలహాలు, సూచనలు తీసుకుని అవసరమైతే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి కులగణన ప్రక్రియ చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది.

**కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి.**

కులగణన తర్వాతే లోకల్ బాడీల ఎన్నిక లు నిర్వహించాలి. కులగణనతో రాష్ట్రంలో ఎన్ని కులాలున్నా యి? వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి? అనేది తెలుస్తుంది. ఇది అన్ని కులాలకు సంబంధించి ఎక్స్ రే లాంటిది. జనగణన మాదిరిగానే కులగణన చేయాలి. దీనిపై ప్రభుత్వ ఆఫీసర్లకు ట్రైనింగ్ ఇవ్వాలి. 35 అంశాలను ఖరారు చేసిలో కులగణన చేపట్టాలి. ఇందుకోసం బీసీ కమిషన్ సాయం తీసుకోవాలి. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కులగణనపై మా సలహాలు, సూచనలు ఇస్తాం.

**లోకల్ బాడీ ఎన్నికలపై ఎఫెక్ట్**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీల టర్మ్ ఈ ఏడాది ఫిబ్రవరి 1న ముగిసింది. ఎంపీ ఎన్నికలు ఉండడంతో స్పెషల్ ఆఫీసర్ల పాలనను ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఇప్పుడు జులైలో ఎంపీటీసీ, జడ్పీటీసీల టర్మ్ కూడా ముగియనుంది. తర్వాత మున్సిపాలిటీల టర్మ్ ముగియనుంది. అయితే కులగణన పూర్తయిన తర్వాతే లోకల్ బాడీ ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తుండటంతో ప్రభుత్వంతో కూడా అదే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తున్నది. బీఆర్ఎస్ సర్కార్ హయాంలో లోకల్ బాడీల్లో బీసీ రిజర్వేషన్లను తగ్గించారని, కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## రాచరికపు ఆనవాళ్లు లేకుండా రాష్ట్ర చిహ్నంలో మార్పులు

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడారు. తెలంగాణ అంటేనే రాచరికానికి వ్యతిరేకమని, త్యాగాలు, పోరాటాలు గుర్తుకు వస్తాయని చెప్పారు. ఆ పోరాటాలు, త్యాగాలకు ప్రతిబింబంగా అధికారిక చిహ్నం, రాష్ట్ర గేయం ఉంటుందని వివరించారు. నూతన అధికారిక చిహ్నం సమ్మక-సారక్క, నాగోబా జాతర స్ఫూర్తికి అద్దం పడుతుందని చెప్పారు. తెలంగాణ గేయానికి సంగీతం సమకూర్చుకునే బాధ్యతను ఆ పాట రచయిత అందెశ్రీకే అప్పగించామని తెలిపారు. కీరవాణిని అందెశ్రీయే ఎంపిక చేశారని, తనకు సంబంధం లేదని తేల్చి చెప్పారు. దశాబ్ది ఉత్సవాల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొనాలని సోనియాగాంధీని ఆహ్వానించామని, ఆమె ను సత్కరించాలని నిర్ణయించామని, దీనికి ఆమె సానుకూలంగా స్పందించారని తెలిపారు. దశాబ్ది ఉత్సవాల్లో రాష్ట్రంలోని ప్రముఖులను, ఉద్యమకారులను భాగస్వాములను చేస్తామని, అందరినీ అధికారికంగా ఆహ్వానిస్తున్నామని చెప్పారు. కోదండరాం నేతృత్వంలో ఆహ్వానితుల జాబితాను తయారు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయాలు తప్ప కరంటు కోతలు లేవని స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో విచారణపై పోలీసులకు స్వేచ్ఛ ఇచ్చామని, కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో నిపుణుల సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. దేశంలో మరోసారి బీజేపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా లేరని చెప్పారు. రాజ్యాంగం, రిజర్వేషన్లు రద్దు వంటి అంశాలను తాము ప్రస్తావిస్తే బీజేపీ నేతలు ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. మోదీ గ్యారెంటీలకు వారెంటీ చెల్లిపోయిందని, దేశంలో ఇండియా కూటమి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రెండురోజుల పర్యటన పూర్తి చేసుకున్న సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు చేరుకున్నారు.

## ప్రజారోగ్య శాఖపై రాష్ట్ర సర్కారు ఫోకస్

**మొదటి పేజీ తరువాయి**

హెడ్ ఆఫీసు అధికారులను కూడా బదిలీ చేయనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే బ్యాక్‌గ్రౌండ్ వర్క్ మొదలైనట్టుగా ఆ శాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యశాఖ ఇన్ చార్జ్ డైరెక్టర్‌గా రవీందర్ నాయక్ కొనసాగుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత హెల్త్ డైరెక్టర్ పోస్టు ఏపీకి వెళ్లిపోయింది. బీఆర్ఎస్ సర్కార్ ఆ పోస్టును క్రియేట్ చేయకుండా ఇన్‌చార్జ్ డైరెక్టర్లతోనే నెట్టుకొచ్చింది. కొత్తగా డైరెక్టర్ పోస్టును క్రియేట్ చేసి, పూర్తిస్థాయి డైరెక్టర్‌ను నియమించేందుకు సర్కారు చర్యలు ప్రారంభించింది. ఈ పోస్టులో కొత్త అధికారిని నియమించి, ఆ తర్వాత బదిలీలు చేపట్టే అవకాశం ఉంది.

**ఆఫీసుల్లో అవినీతి కంపు**

ఆరోగ్యశాఖలో ఓ వైపు లైంగిక వేధింపులు మరోవైపు అవినీతి కంపు కొడుతోంది. డిప్యుటేషన్ కోసం వెళ్తే పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్, మెదక్ డీఎంహెచ్‌వో చందూ నాయక్ డబ్బులు డిమాండ్ చేశారని ఓ మహిళా ఉద్యోగి ఆరోపించింది. డీఎంహెచ్‌వోకు డబ్బులు పంపించిన ఆధారాలను కూడా బయటపెట్టింది. ఈ ఆరోపణలను డీహెచ్, డీఎంహెచ్‌వో ఇద్దరూ ఖండించారు. తప్పుడు ఆరోపణలు చేసిందన్న కారణంతో సదరు మహిళను సస్పెండ్ చేశారు. అయితే, ఆమె వద్ద ఆధారాలు ఉండడంతో ఈ కేసును ఏసీబీ టేకప్ చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ ఇచ్చింది. దీంతో సర్కారు మెదక్ డీఎంహెచ్‌వో పోస్టు నుంచి చందూ నాయక్‌ను సస్పెండ్ చేసి మరొకరికి బాధ్యతలు అప్పగించింది. గతేడాది చివరిలో చందూనాయక్ ఆఫీసులో పనిచేసే ఫహీం పాషా అనే సీహెచ్‌వో రూ.15 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కాడు. ఈ ఏడాది జనవరిలో జనగామ డీఎంహెచ్‌వో ప్రశాంత్.. అదే ఆఫీసులో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ అస్గర్ ఓ ఫార్మాసిస్ట్ వద్ద రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. గతేడాది చివరిలో మంచిర్యాల డీఎంహెచ్‌వో ఆఫీసులో రూ.10 వేలు లంచం తీసుకుంటూ ముగ్గురు అధికారులు ఏసీబీ ట్రాప్‌లో పడ్డారు. ఇవి కొన్ని కేసులే కాగా ప్రతి జిల్లాలోనూ అవినీతి పేరుకుపోయినట్టు ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ నేపథ్యంలోనే హెడ్ ఆఫీసు, డీఎంహెచ్‌వో ఆఫీసుల్లో పాతుకుపోయిన అధికారులు, సిబ్బందిపై బదిలీ వేటు వేయాలని సర్కార్ యోచిస్తోంది.

**మహిళా ఉద్యోగులపై పెరుగుతున్న వేధింపులు**

రాష్ట్రంలో అత్యధికంగా మహిళా ఎంప్లాయీస్ ఉన్న డిపార్ట్‌మెంట్ ఆరోగ్యశాఖ. ఇలాంటి డిపార్ట్‌మెంట్‌లోనే మహిళలపై వేధింపులు ఎక్కువగా జరుగుతున్నాయి. కామారెడ్డి డీఎంహెచ్‌వో లక్ష్మణ్ సింగ్ తన కింద పీహెచ్‌సీలలో పనిచేసే మహిళా డాక్టర్లతో అసభ్యంగా ప్రవర్తించడం, లైంగికంగా వేధించడంతో డాక్టర్లంతా రోడ్డెక్కారు. ఏకంగా ఐదుగురు మహిళా డాక్టర్లు ఆయనపై కలెక్టర్‌కు, ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో సర్కార్ ఎంక్వైరీకి ఆదేశించింది. ఆరోపణలు నిజమని తేల డంతో లక్ష్మణ్‌సింగ్‌ను సస్పెండ్ చేసి పోలీస్ కేసు కూడా నమోదు చేశారు. అదే జిల్లా డీఎంహెచ్‌వో ఆఫీసులో పనిచేసే ఆఫీస్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ నాయక్ సైతం లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఆయనపై వచ్చిన ఆరోపణల మీద డిపార్ట్‌మెంట్ ఎంక్వైరీ జరుగుతోంది. కామారెడ్డి ఘటన కంటే ముందే ఆరోగ్యశాఖ హెడ్ ఆఫీసులో పనిచేసే ఆఫీస్ సూపరింటెండెంట్ సలావుద్దీన్ మీద కూడా లైంగిక ఆరోపణలు వచ్చాయి. వివిధ పనుల కోసం హెడ్ ఆఫీసుకు వస్తున్న నర్సులను ఆయన లైంగికంగా వేధించడంతో పలువురు నర్సులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. హైదరాబాద్‌లోని ఓ హాస్పిటల్‌లో పనిచేసే నర్స్ ఆయన వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకుంది. ఈ ఆత్మహత్య కేసులో సలావుద్దీన్ బెయిల్ తెచ్చుకున్నాడు. ఇదిలా ఉండగానే ఆయన మరో నర్సును లైంగికంగా లోబర్చుకుని, బ్లాక్‌మెయిల్ చేయడంతో ఆమె ఆరోగ్యశాఖ మంత్రి, సీఎం వోకు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై ఎంక్వైరీకి ఆదేశించింది. ఆయనపై వచ్చిన ఆరోపణలు నిజమని తేలడంతో మూడు రోజుల క్రితమే సలావుద్దీన్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## ఫోన్ ట్యాపింగ్‌లో బీఆర్ఎస్ వ్యతిరేకులే టార్గెట్



**మొదటి పేజీ తరువాయి**

లాయర్లు, జర్నలిస్టులు, ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను కూడా ట్యాప్ చేయించినట్టు తేలింది. తమకు టార్గెట్ గా ఉన్నోళ్లతో పాటు వాళ్ల కుటుంబసభ్యుల వ్యక్తిగత జీవితాలపైనా నిఘా పెట్టినట్టు బట్టబయలైంది. ఈ కేసులో నిందితులైన మాజీ అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న ఇచ్చిన స్టేట్ మెంట్లలో ఈ వివరాలన్నీ వెల్లడయ్యాయి. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై విచారణ చేస్తున్న స్పెషల్ టీమ్‌కు మార్చి 30న వీరిద్దరూ వాంగ్మూలం ఇచ్చారు.

**భుజంగరావు టీమ్ పొలిటికల్ ఆపరేషన్స్**

భువనగిరి ఏసీపీ భుజంగరావును 2021 నవంబర్‌లో ఇంటెలిజెన్స్ అడిషనల్ ఎస్పీగా నియమించారు. ఆయన టీమ్‌లో ఇన్‌స్పెక్టర్లు చలపతి, శ్రీధర్, ఎస్ఐ ప్రభాకర్ రాజు, ఏఎస్ఐ నర్సింగ్ రావు, హెడ్ కానిస్టేబుల్ జంగయ్య ఉన్నారు. ఇంటెలిజెన్స్ బిల్డింగ్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో భుజంగరావుకు చాంబర్ ఏర్పాటు చేశారు. ఆపరేషన్స్ కోసం రెండు సెల్‌ఫోన్స్, ల్యాప్‌టాప్, ఐ పాడ్ అందించారు. ఈ టీమ్ పొలిటికల్ ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ చేసింది. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్, కేటీఆర్, కవిత, హరీశ్‌రావు సహా వారి కుటుంబానికి వ్యతిరేకంగా వ్యవహరించేటోళ్ల వివరాలను సేకరించేవారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను మూడోసారి అధికారంలోకి తేవడమే లక్ష్యంగా భుజంగరావు టీమ్ ఆపరేషన్స్ చేసింది. బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పనిచేసినోళ్ల ఫోన్లను ట్యాప్ చేసింది.

**వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి ప్రత్యర్థుల డబ్బు ట్రాక్**

ప్రభుత్వానికి వ్యతిరేకంగా హైకోర్టులో దాఖలైన కేసులపై కూడా మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు టీమ్ ఫోకస్ పెట్టింది. కేసులను విచారిస్తున్న జడ్జీలు, సంబంధిత న్యాయవాదుల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారు. వ్యక్తిగత వివరాలు తెలుసుకుని వారి కదలికలపైనా నిఘా పెట్టారు. పలువురిని బెదిరింపులకు గురిచేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల టైమ్‌లో కామారెడ్డి నియోజకవర్గంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. కేఎంఆర్ పేరుతో స్పెషల్ వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. 300 మందికి పైగా ఫోన్లను తిరుపతన్న టీమ్ ఫోన్స్ ట్యాప్ చేసింది. కాంగ్రెస్ నేతలు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బీజేపీ నేత వెంకటరమణా రెడ్డి, రేవంత్‌రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిపై నిఘా పెట్టారు. తిరుపతన్న ఆధ్వర్యంలో వాట్సాప్ గ్రూప్‌ను ఆపరేట్ చేశారు. ప్రత్యర్థుల డబ్బును ట్రాక్ చేసి ఎక్కడికక్కడే సీజ్ చేశారు. ఈ క్రమంలోనే పోయినేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో పీఓఎల్-2023 పేరుతో మరో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్ రావుతో కలిసి తిరుపతన్న టీమ్ జాయింట్ ఆపరేషన్స్ చేసింది. ప్రత్యర్థుల వాహనాలను ట్రాక్ చేసి డబ్బులు స్వాధీనం చేసుకుంది.

**కేటీఆర్‌ను విమర్శించినోళ్ల ఫోన్లూ ట్యాప్**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన పేపర్ లీకేజీ ఘటనపై అప్పటి మంత్రి కేటీఆర్‌ను విమర్శించినోళ్లపైనా భుజంగరావు, ప్రణీత్‌రావు టీమ్ నిఘా పెట్టింది. వాళ్ల ఫోన్లను ట్యాప్ చేసింది. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే విధంగా వ్యవహరించిన ప్రతిపక్ష నేతలు, విద్యార్థి సంఘాల లీడర్లను కట్టడి చేసేందుకు ప్రయత్నించారు. ఎప్పటికప్పుడు వారి కదలికలను గుర్తించారు. ఈ క్రమంలోనే బీఆర్ఎస్‌లోని అనుమానిత నేతలు, ఇతర పార్టీల నేతలపై భుజంగరావు, తిరుపతన్న టీమ్ నిఘా పెట్టింది. ముఖ్య నాయకులు, అనుచరులు, బంధువులు, స్నేహితుల వివరాలతో లిస్ట్ తయారు చేసేవారు. ప్రత్యర్థుల బలం బహీనతలను గుర్తించేవారు. టార్గెట్స్‌లో ఉన్న వారికి ఆర్థిక సహకారం అందించే వ్యక్తుల వివరాలనూ సేకరించేవారు. వాళ్ల ఫోన్ నంబర్స్‌ను ప్రణీత్‌రావుకు అందించేవారు. స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) ఆధ్వర్యంలో ఫోన్ ట్యాపింగ్ చేసేవారు. ఇందుకోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ టూల్స్‌ను వినియోగించారు. జీహెచ్ఎంసీ ఎన్నికలు, మునుగోడు, హుజూరాబాద్, దుబ్బాక ఉప ఎన్నికల సమయంలోనూ స్పెషల్ ఆపరేషన్స్ నిర్వహించారు.

**సెటిల్‌మెంట్లు సైతం**

ఎన్నికల్లో బీఆర్ఎస్ నేతల గెలుపు కోసం ఎస్ఐబీ టీమ్ సహకారం అందించింది. యశోద, ప్రతిమ ఆస్పత్రుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తరలించారు. ఆ డబ్బును టాస్క్ ఫోర్స్ వెహికల్స్‌లో తీసుకెళ్లి బీఆర్ఎస్ నాయకులకు అందజేశారు. మరోవైపు టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు బీఆర్ఎస్ నాయకులకు అనుకూలంగా సివిల్ సెటిల్‌మెంట్లు కూడా చేశారు. ఇందులో భాగంగా సంధ్యా కన్వెన్షన్ ఎండీ శ్రీధర్ రావును బెదిరించి బీఆర్ఎస్ కోసం రూ.13 కోట్ల ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేయించారు. హైటెక్ సిటీలోని ఓ పెట్రోల్ బంక్ వివాదంలో ఓ టీవీ చానెల్‌కు చెందిన ఎస్ రావు, శ్రీధర్ రావు మధ్య సెటిల్‌మెంట్ చేశారు. శ్రీధర్ రావు నుంచి రూ.2 కోట్లు ఎస్ రావుకు ఇప్పించారు. ఎలక్టోరల్ బాండ్లు కొనుగోలు చేసినప్పటికీ శ్రీధర్ రావుపై అక్రమ కేసులు బనాయించి వేధింపులకు గురిచేశారు. ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు బంధువైన రవీందర్‌రావు, శ్రీధర్‌రావు మధ్య కూడా ఓ సెటిల్‌మెంట్ చేశారు.

## రోడ్డెక్కిన సమ్మక్క సారలమ్మ ఆలయ పూజారులు

**మొదటి పేజీ తరువాయి**

చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. వరంగల్ సెంట్రల్ జైలు ఎదురుగా 1014 గజాల స్థలాన్ని మేడారం ఆలయ సౌకర్యాల నిమిత్తం 1993 సంవత్సరంలో దేవాదాయ శాఖ మేడారానికి కేటాయించింది. ఆ భూమిలో ఏర్పాటు చేసిన ధార్మిక భవనాన్ని భద్రకాళి ఆలయ అర్చకులు, అధికారులు వాడుకుంటున్నారు. ఈ క్రమంలో తమకు దక్కకుండా వేద పాఠశాల పేరుతో దక్కించుకుంటున్నారని మేడారం పూజారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేకు, మంత్రులకు ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఇవాళ ఆందోళనకు దిగారు.

## రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా..

తెలంగాణ బ్యూరో, మే 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా.. లేదా.. అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్పా అని ప్రశ్నించారు. కాగా, కేటీఆర్ ట్విట్టర్ వేదికగా రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నట్టా, లేనట్టా విత్తనాల కోసం రైతులకు ఏమిటీ వెతలు, పర్యవేక్షించాల్సిన వ్యవసాయ మంత్రి ఎక్కడ ముందుచూపు లేని ముఖ్యమంత్రి జాడేది, ఎన్నికల ప్రచారంలో తిరగడం తప్ప ఎన్ని ఎకరాలకు విత్తనాలు అవసరమో లెక్కలేదా, నిన్న ధాన్యం అమ్ముకుందామంటే కొనేటోడు లేడు. నేడు విత్తనాలు కొందామంటే అమ్మేటోడు లేడు. పాలన పూర్తిగా పడకేసిందని చెప్పడానికి ఇంతకన్నా నిదర్శనం ఇంకేం కావాలి, సాగునీళ్లు ఇవ్వడం చేతకాక పంటలు ఎండగొట్టారు. ఇప్పుడు విత్తనాలు అందించే విజన్ కూడా లేదా, తెల్లవారుజామున 4 గంటలకు లైన్‌లో నిలబడితే సాయంత్రం 4 గంటల వరకూ విత్తనాలు ఇవ్వలేరా, గత పదేళ్లపాటు 10 నిమిషాల్లో అందిన విత్తనాలు 10 గంటలపాటు పడిగాపులు పడినా అందించలేరా, రంగారెడ్డి నుంచి కామారెడ్డి దాకా రైతులకు ఏమిటీ కష్టాలు ఇంకెన్నిరోజులు ఈ కన్నీళ్లు. దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తారా, దేశం కడుపునింపే స్థాయికి ఎదిగిన తెలంగాణ అన్నదాతకే తిండితిప్పలు లేకుండా చేస్తారా, బీఆర్ఎస్ పాలనలో పండుగలా సాగిన వ్యవసాయాన్ని అధికారంలోకి వచ్చిన 6 నెలల్లోనే ఆగం చేస్తారా, ఇప్పటికైనా సరిపడా విత్తనాల స్టాక్ తెప్పించండి, బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కళ్లెం వేయండి, కాంగ్రెస్ వచ్చింది కాటగలిసినం అంటున్న అన్నదాతలను ఇంకా అరిగోస పెట్టకండి, లేకపోతే రైతుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడక తప్పదు అని కామెంట్స్ చేశారు.

## రాష్ట్ర చిహ్నంలో కాకతీయ కళాతోరణాల తీసివేయడం పట్ల నిరసనలు

**ఖిలా వరంగల్‌లోని కాకతీయ**

**కళాతోరణం ఎదుట బీఆర్ఎస్ నేతలు నిరసన**

**రేవంత్ రెడ్డికి తెలంగాణ చరిత్ర పట్ల వ్యతిరేకత**

**రేవంత్ రెడ్డిపై విమర్శలతో విరుచుపడ్డ బీఆర్ఎస్ నేతలు**

వరంగల్, మే 29 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర చిహ్నం నుంచి కాకతీయ కళాతోరణాలు తీసివేయడానికి నిరసిస్తూ ఖిలా వరంగల్‌లోని కాకతీయ కళాతోరణం ఎదుట బీఆర్ఎస్ నేతలు నిరసనకు దిగారు. కాకతీయ రాజుల పాలన దీక్షకు ప్రతీక అయిన కాకతీయ కళా తోరణాన్ని దురుద్దేశంతోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం తొలగిస్తున్నట్టు నిరసన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ చరిత్ర పట్ల వ్యతిరేకత కార్యక్రమంలో మాజీ ఎంపీ వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్ రెడ్డి, వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వినోద్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డికి తెలంగాణ చరిత్ర పట్ల వ్యతిరేకత ఉంది. రేవంత్ రెడ్డి సమైక్యవాది అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఒక్కసారైనా జై తెలంగాణ అన్నారా తెలంగాణను విచ్ఛిన్నం చేయాలనే శక్తులు రేవంత్ రెడ్డితో ఉన్నారని పేర్కొన్నారు. తెలంగాణ అప్పుల పాలైందని చెప్పిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు నిధులు ఉన్నాయి అని చెప్పకుండా ఉండలేని పరిస్థితి నెలకొందని తెలిపారు. రాజరిక చరిత్రను మారిపించాలి అంటే జాతీయ జెండాలో ఉన్న అశోక చక్రాన్ని తీసివేస్తావా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ రేవంత్ రెడ్డి ఆలోచనలను మీరు అనుమతి ఇస్తారా అని పేర్కొన్నారు. కాకతీయ కళ తోరణాన్ని తొలగించాలనే రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని సోనియా గాంధీ తిరస్కరించాలని అన్నారు. రేవంత్ రెడ్డి నిజమైన కాంగ్రెస్ నాయకుడు కాదు, రేవంత్ రెడ్డి ఆలోచలన పైన మీరు దృష్టి పెట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి పై రేవంత్ రెడ్డికి మాట్లాడే హక్కు లేదని వినోద్ కుమార్ తెలిపారు. కాంగ్రెస్‌కు ప్రజలు ఎందుకు ఓటు వేశారు. కేసీఆర్ కంటే ఎక్కువ పెన్షన్ ఇస్తారు.. రైతులను ఎక్కువ ఆదుకుంటాడు అని ఓటు వేశారన్నారు. అదికూడా 1.8 శాతం ఓట్లతోనే మీరు గెలిచారు. అది గుర్తుపెట్టుకోండని సూచించారు. కాకతీయ కళా తోరణంలో అప్పటి కాకతీయ రాజుల సుపరి పాలనకు చిహ్నం.. అప్పుడి పాడి పంటలకు నిదర్శనమని తెలిపారు. రేవంత్ రెడ్డి మార్చుతం అంటే అంత ఈజీ కాదు. కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇస్తేనే చిహ్నం మారుతుంది అంత ఈజీ కాదని అన్నారు. రేవంత్ రెడ్డి ఆలోచనలోపై తాను కేసు వేస్తానన్నారు. వేసవి సెలవుల తర్వాత కోర్టుకు పోతామని వినోద్ కుమార్ తెలిపారు.



తీన్మార్
తెలుగు దినపత్రిక

## ఇప్పుడు కాకపోతే..ఇంకెప్పుడు కాదు

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ హ్యాట్రిక్ కొట్టేందుకు ప్రధాని మోదీ ఆధ్వర్యంలో కమలం పార్టీ ప్రయత్నిస్తోంది. పదేళ్ల పాటు అధికారానికి దూరంగా ఉన్న హస్తం పార్టీ 'ఇప్పుడు కాకపోతే..ఇంకెప్పుడు కాదు ' అన్న రీతిలో ఈ ఎన్నికల్లో పోరాడుతోంది. దేశంలోని 543 పార్లమెంట్ సీట్లకు గాను అధికారంలోకి రావాలంటే ఏ పార్టీ అయినా.. పార్టీల కూటమి అయినా 272 సీట్లు గెల్చుకోవాలి. అయితే ఈ దఫా 400 సీట్లే లక్ష్యమని బీజేపీ చెబుతూ తమ పార్టీ శ్రేణులను ముందుకు కదిలిస్తుంటే, ఇండియా కూటమిదే అధికారం అంటూ కాంగ్రెస్ ఎన్నికల కదనరంగంలో సాగుతోంది.పదేళ్ల పాలన తర్వాత మోదీ సర్కార్‌కు ఇక్కడ కేసీఆర్ ప్రభుత్వానికి వచ్చిన రీతిలోనే వ్యతిరేకత రాక తప్పదు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ధరల పెరుగుదల వంటి అంశాలపై మధ్య తరగతి, సామాన్యుడి అగ్రహం తప్పదు. ఈ వ్యతిరేకతను అధిగమించేందుకే మోదీ సర్కార్.. రామ మందిరం వంటి భావోద్వేగ అంశాన్ని విస్తృతంగా ఈ ఎన్నికల్లో తమ పాశు పతాస్త్రంగా వాడుతోంది. అంతేకాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తిరిగి రామమందిరం కూలడం ఖాయమని బెదిరింపు ధోరణితో ఓటర్‌ను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది. దీంతో పాటు ఉమ్మడి సివిల్ కోడ్, 370 ఆర్టికల్ రద్దు, సర్జికల్ స్ట్రైక్, పీవోకేను కలుపుకోవడం ఖాయం అని పాజిటివ్ ప్రచారం చేస్తూనే, కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కాశ్మీర్ సమస్య తిరిగి రవులుకోవడం ఖాయమని, పాకిస్థాన్, చైనాలకు రాహుల్ మిత్రుడని అభివర్ణించే ప్రయత్నం చేస్తోంది. ఇదంతా దేశంలో ఉన్న ఇతర సమస్యలను ఈ భావోద్వేగ ప్రచారం వెనుక అణగదొక్కడమే కమలనాథుల వ్యూహాత్మక ప్రయత్నం. అయితే బీజేపీ అనుకున్నంతగా ఈ ఎన్నికల ఫలితాలు ఉండవని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 303 సీట్లను గెల్చుకుని మిత్రపక్షాలతో కలిసి ఎన్డీఏ సర్కార్ ఏర్పాటు చేసింది. అదే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేవలం 52 స్థానాలకే పరిమితం అయింది. అయితే ఈ దఫాఎన్డీఏ సర్కార్ 400 మార్కు చేరుకోవాలని బీజేపీ నేతలు నిర్దేశించుకున్నా... గత ఎన్నికల్లో గెల్చుకున్న 303 సీట్లను నిలుపుకుంటుందా అన్నది పెద్ద ప్రశ్నగా మారింది. గత ఎన్నికల్లో పాకిస్థాన్‌పై సర్జికల్ స్ట్రైక్ అనే అంశం కాంగ్రెస్, బీజేపీల మధ్య అతి పెద్ద వ్యత్యాసానికి కారణంగా దేశ రాజకీయాలను పరిశీలించే విశ్లేషకులు చెబుతారు. ఈ అంశం బీజేపీపై నమ్మకాన్ని, పాకిస్థాన్ విషయంలో చూపుతున్న మోదీ సర్కార్ చూపుతున్న ధృడ వైఖరికి మద్ధతుగా ప్రజలపై పనిచేసిందని విశ్లేషిస్తారు. ఈ ఎన్నికల్లో అదే రీతిలో రామమందిర నిర్మాణం, 370 ఆర్టికల్ వంటివి ఉపయోగపడతాయన్నది కమలనాథుల విశ్వాసం. అయితే ఆయా రాష్ట్రాల్లో బీజేపీ పరిస్థితి చూస్తుంటే 303 సీట్లు తిరిగి పొందగలదా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. గుజరాత్, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌ల్లో అధికారం దక్కించుకున్నా, కర్ణాటకల, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికారం కోల్పోవడం కొంత మేర ఆ పార్టీ దూకుడుకు అడ్డుపడిందనే చెప్పాలి. ఉత్తరాదిన ఇలా ఉంటే దక్షిణాదిన బీజేపీకి బలం లేదు. ఉన్న కర్ణాటక రాష్ట్రంలో అధికారం కోల్పోయింది. కేరళ, తమిళనాడులో బలం లేదు. బలమైన మిత్రపక్షాలు లేవు.తెలంగాణలో 17 స్థానాల్లో సింగిల్ డిజిట్ స్థానాలు బీజేపీ గెల్చుకోవచ్చునేమో గాని డబుల్ డిజిట్ గెల్చుకోవడం అంత సులువేమీ కాదు. ఏపీలో జనసేన, టీడీపీలతో బీజేపీ జట్టు కట్టి పోటీ చేయడం కొంత ఊరటనిచ్చేలా కొన్ని స్థానాలు గెలిచినా.. దక్షిణాదిన మాత్రం అనుకున్న రీతిలో కమలం పార్టీ పార్లమెంట్ స్థానాలు గెలిచే అవకాశం లేదని దక్షిణాది రాష్ట్రాల రాజకీయ నిపుణులు చెబుతున్నారు. అసలు బీజేపీ దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టడానికి కారణం ఉత్తరాది రాష్ట్రాల్లో సీట్లు తగ్గుతాయన్న భయంతోనే అని చెబుతున్నారు. ఉత్తర భారతంలో తగ్గే సీట్లను దక్షిణ భారత రాష్ట్రాల నుంచి గెల్చుకోవడం ద్వారా భర్తీ చేయవచ్చన్న వ్యూహం అమలు చేస్తున్నారని పేర్కొంటున్నారు. అయితే ఈ వ్యూహం అనుకున్నంతగా ఇక్కడ అమలయ్యే పరిస్థితి లేదన్న వాదన వినిపిస్తుంది. ఇక ఉత్తరప్రదేశ్‌లో ఈ దఫా సీట్లు తగ్గి ఇండియా కూటమికి లబ్ధి చేకూరుతుందని చెబుతున్నారు. పశ్చిమబెంగాల్‌లో సీట్లు గెలిచినా బీజేపీ కన్నా తృణమూలే ఎక్కువ స్థానాలు గెల్చుకుంటుందన్న వాదన వినిపిస్తోంది. ఢిల్లీ, హర్యానా రాష్ట్రాల్లో ఆప్ నేత కేజ్రీవాల్ అరెస్ట్ వల్ల ఆ పార్టీకి సానుభూతి కలిసి రావచ్చని అంటున్నారు. బీహార్‌లో బీజేపీ– నితీష్ కుమార్ కన్నా ఆర్జేడీ యువ నేత తేజస్వీ యాదవ్ కు క్రేజ్ విపరీతంగా పెరగుతున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక సెవన్ సిస్టర్స్‌గా చెప్పుకునే ఈశాన్య రాష్ట్రాలపై మణిపూర్ అల్లర్లు ప్రభావం చూపే అవకాశం ఉందని, ఇది బీజేపీకి నష్టం చేసే అంశంగా రాజకీయ పండితులు చెప్తున్నారు. ఇలా ప్రతీ రాష్ట్రంలోనూ ఎంతో కొంత బీజేపీ బలం తగ్గవచ్చన్న అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇందులో నిజానిజాలు ఎలా ఉన్నా... 2019 నాటి ఎన్నికల ఫలితాలు తిరిగి పునరావృతం కావడం కష్టమేనని చెబుతున్నారు. ఏది ఏమైనా ఇప్పటికీ ప్రధాని మోదీకే దేశంలో ప్రధాన ఆకర్షణ కలిగిన నాయకుడిగా ప్రజలు గుర్తించడమన్నది నిర్వివాదాంశం. ఎన్నికల బాండ్ల పేరుతో మోదీ మోసానికి పాల్పడ్డారని, అదానీ వ్యవహారంలో మోదీ పాత్ర, మణిపూర్ అల్లర్లప మౌనం వంటి అంశాలు ప్రభావితం చూపుతాయని చెబుతున్నా..మోదీ స్వచ్ఛతకు ఇప్పటికిప్పుడు వచ్చే ప్రమాదం ఏదీ లేదన్నది వాస్తవం. అంతే కాకుండా.. మోదీ ఫాలోయింగ్ కు దగ్గరకు వచ్చే విపక్ష నేతలు లేకపోవడం బీజేపీకి కలిసి వచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. అయితే, కొన్ని సర్వేలు చూస్తే మళ్లీ బీజేపీ రావాలని 2019లో కోరుకున్న వారి శాతం కొద్ది మేర తగ్గినట్లు చూపిస్తున్నాయి. అయినప్పటికీ కాంగ్రెస్‌తో పోల్చితే మాత్రం బీజేపీ ముందంజలో ఉందనే సర్వేలు చెబుతున్నాయి.కేంద్రంలో పదేళ్ల పాటు అదికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఈ ధఫా తమ చేయి తిరగనుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేస్తుందా..? వంద సీట్ల మార్కు దాటితే రాజకీయాలు మారతాయన్నది ఆ పార్టీ నేతల విశ్లేషణ. 2019 ఎన్నికల్లో తమకు కేవలం 52 సీట్లు మాత్రమే తమ పార్టీ సాధించిందని, ఇప్పుడు ఒక్క సీటుపెరిగినా అది బీజేపీ గెలిచిన 303 సీట్లలో నుంచే తమ ఖాతాలోకి చేరతాయని చెబుతుంది. అలా వంద సీట్ల మార్కు దాటితే బీజేపీ 272 మ్యాజిక్ ఫిగర్ కన్నాతక్కువ సీట్లు గెలిచే పరిస్థితి ఏర్పడుతుందన్న ఆశాభావాన్ని హస్తం నేతలు వ్యక్తం చేస్తున్నారు.

# ఆగస్ట్ 15 వరకు రైతు రుణమాఫీ

**– ప్రభుత్యానికి క్షమాపణలకు సిద్ధం ఉండాలి**
**– రామన్నపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్**



రామన్నపేట, మే 29(తీన్మార్ న్యూస్): ఆగష్టు 15 వరకు రైతులకి రుణ మాఫీ జరుగుతుందని, కిషన్ రెడ్డి, కేటీఆర్ ఇద్దరు ప్రభుత్వానికి క్షమాపణ చెప్పడానికి సిద్దంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండీ.జమిరోద్దిన్ అన్నారు. ఆగస్ట్ 15 నాటికి రైతుల రుణమాపికి రాష్ట ముఖ్యమంత్రి కసరత్తు చేస్తున్నారని, ఎన్నికల కోడ్ ఉందని తెలిసి కూడా పదే, పదే రుణమాపీ గురించి, ధాన్యం కొనుగులు గురించి ఏదేదో మాట్లాడటం ఎంత వరకు సమాజసం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పక్షపాతి, రైతు వ్యతిరేఖ పార్టీలు ఒక్కటై బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలు రైతుల అలిగం కోసం నటిస్తున్నారన్నారు. కేటీఆర్ మాట్లాడుతుంటే సిగ్గు అనిపిస్తుందని, పది ఏళ్ల కాలంలో ప్రశ్నిచించే గొంతుల మెద కత్తి పెట్టి ప్రభుత్వాన్ని నడిపారని కేటీఆర్ కు ఇవ్వాళ ప్రజలు గుర్తుకు వచ్చారని ధ్వజమెత్తారు. రైతుల పండించిన పంటను అడ్డగోలు కొనుగోలు తో రక్తం తాగిన బిఆర్ఎస్ నాయకులు ఇవ్వాళ రైతుల గురించి మాట్లాడితే రైతులు ఉరికించి కొడుతారని అన్నారు. ఇవ్వాళ కాంగ్రెస్ ప్రభుత్యం వచ్చాక రాష్ట ముఖ్యమంత్రి అలోచన తో పౌర సరపరాలా మంత్రి పర్యవేక్షణ లో కొనుగోలు పారదర్శంగా అవినీతి కి అవకాశం లేకుండా జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతి గురించి ఏనాడు అయినా బిజెపి ఎందుకు స్పందించదు కేంద్రమంత్రులు వచ్చి కితాబు ఇచ్చారని ఎద్దవా చేశారు. మేడిగడ్డ అవినీతి లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ల ప్రమేయం ఉందన్నారు. ప్రభుత్యం శిద్దశుద్ధి తో ముదుకు వెళుందని, ప్రజా అభివృద్ధి కి అటంకిగా మారాయాయని అన్నారు. రైతు రుణ చేశాక కేటీఆర్, కిషన్ రెడ్డి క్షమాపణలకు సిద్దంగా ఉండాలని అన్నారు. రైతును రాజును చేసింది కాంగ్రెస్ మాత్రమే అన్నారు. పట్టాభద్రుల ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ కి ఓటు అడిగే అర్హత లేదన్నారు. నిరుద్యోగుల ఉసురు తో బిఆర్ఎస్ పార్టీ ఆగమైందన్నారు. త్వరలో తెలంగాణ లో రైతు రాజ్యంకు పునాది పడుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పది ఏళ్లు అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పండుగకు వచ్చి వెళ్తూ పరలోకాలకు



గరిడేపల్లి, మే 29(తీన్మార్ న్యూస్): సొంత ఊరిలో గంగమ్మ పండుగకు వచ్చి తాను పనిచేసే చౌటపల్లి గ్రామానికి బైక్ పై వెళుతుండగా అదుపుతప్పి డివైడర్ను ఢీకొట్టి ఇద్దరు మృతి చెందారు. స్థానికులు అందించిన వివరాలప్రకారం సూర్యాపేట జిల్లా, గరిడేపల్లి మండలం, వెంకట్రాంపురం గ్రామానికి చెందిన కుర్ర సైదులు, తన కూతురు సౌమిక, సోదరుడి కూతురు శ్రీనిజ వీరు ముగ్గరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం హుజూర్నగర్ మండలం, గోపాలపురం గ్రామం వద్ద డివైడర్ను ఢీకొట్టగా శ్రీనిజ ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సౌమిక కు తీవ్ర గాయాలు కాగా మొదట సూర్యాపేట ఆసుపత్రికి అనంతరం హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. మఠంపల్లి మండలం, చౌటపల్లి గ్రామంలో సిమెంట్ ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న సైదులు తన భార్య రమాదేవి కూతుర్లు సౌమిక, జస్మిక సోదరుడు అయినా వెంకన్న కూతురు శ్రీనిజ వీరందరూ సోమవారం జరిగిన గంగమ్మ దేవర పండగ జరుపుకొని అనంతరం బుధవారం రోజు పనిచేసే ప్రదేశం అయినటువంటి చౌటపల్లి వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగిందన్నారు. సైదులు భార్య రమాదేవి, చిన్న కూతురు జస్మికను బస్సు ఎక్కించి పెద్ద కూతురు సౌమిక తన సోదరుడు కూతురైన శ్రీ నిజను తీసుకొని ద్విచక్ర వాహనంపై వెళుతుండగా మార్గ మధ్యలో గోపాలపురం వద్దకు రాగానే వడగాలి ఒక్కసారే రావడం వలన ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ను ఢీకొనగా సైదులు శ్రీనిజ అక్కడికక్కడే మృతి చెందారు. వెంటనే స్థానికులు స్పందించి సౌమికను హుజూర్నగర్ ప్రాంతీయ వైద్యశాలకు తరలించగా మెరుగైన వైద్యం కోసం మొదట సూర్యాపేట పరిస్థితి విషమించగా హైదరాబాద్ కు తరలించారు.

# కాచారంలో ఐవిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు



ఆలేరు, మే 29(తీన్మార్ న్యూస్): ఆలేరు నియోజకవర్గంలోని కైలాసపురం కాచారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశ్రమం లో వైశాఖ మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, పూజా కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా సిద్దిపేట జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సామా ప్రశాంతి, నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జైన వసంత శ్రీనివాస్లు హాజరయ్యారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర యూత్ వైస్ ప్రెసిడెంట్ కొండ శైలేందర్ గుప్తా దంపతులు, ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు సామ శ్రీధర్ దంపతులు, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఐవీఎఫ్ నాయకులు లంకలపల్లి శ్రీనివాస్, పి చంద్రశేఖర్ గుప్తాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ టూరిజం చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ఇటీవల నూతనంగా టీపీసీసీ ప్రచార కమిటీ కో కన్వీనర్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారినీ కాంగ్రెస్ పార్టీలో మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్నో ఉన్నత పదవులు దక్కాలని రాష్ట్రంలో యంగ్ డైనమిక్ లీడర్ గా ఉప్పల శ్రీనివాస్ గుప్తా రాజకీయాలలో రాణిస్తూ రాష్ట్ర ప్రభుత్వంలో కూడా అధికారికమైన పదవి లభించిన ఎడల వైశ్య జాతి కి ఇంకా ఎన్నో సేవలు కలుగుతాయని నిస్వార్థ సేవలో ముందు వరుసలో ఉన్న ఆర్యవైశ్య నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అని కొనియాడారు. ఒక నిస్వార్థ రాజకీయ సేవాగుణం గల ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు రాజకీయ, ప్రభుత్వ పదవులు వరించాలని ప్రత్యేక పూజా కార్యక్రమం చేయాలన్న ఆలోచన రావడం ఐ వి ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ దేవాలయ ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామికి కలగడం ఇంత మంచి కార్యక్రమానికి మమ్ములను ఆహ్వానించడం సంతోషంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో రేణుక ఎల్లమ్మ భక్త బృందం, సభ్యులు సిద్దిపేట, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు జిల్లాల ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ నూతన కార్యవర్గాన్ని సన్మానించిన డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి





ఆలేరు, మే 29(తీన్మార్ న్యూస్): నియోజకవర్గం లోని కాచారం కైలాసపురం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ఆవరణలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి వైశాఖమాస మంగళవారం ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల నూతన ప్రమాణ స్వీకారం చేసిన గజ్వేల్, ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ కార్యవర్గ కమిటీని మరియు వాసవి యూత్ క్లబ్ కార్యవర్గ కమిటీని ఆహ్వానించి వారిని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడు జగ్గయ్య శేఖర్ మాట్లాడుతూ ఇంతటి ఆహ్లాదకరమైన వాతావరణంలో ఇప్పటికీ కనీస రవాణా సౌకర్యం కూడా లేని ఇక్కడ గత మూడు దశాబ్దాల క్రితమే దేవాలయం నిర్మించి నిత్య పూజా కైంకర్యాలు నిర్వహించడం ఒక ఆర్యవైశ్యుడిగా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి పూజారిగా ఉండడం ఆర్యవైశ్య నాయకుడిగా వాసవి క్లబ్ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ అధ్యక్షుడిగా నేను గర్వపడుతున్నానని ఇప్పటికీ కనీస వసతులు రవణా సౌకర్యం లేని విధంగా ఉన్న ఈ దేవాలయం గత మూడు దశాబ్దాల క్రితం ఏవిధంగా భక్తులు వచ్చేవారో ఊహించుకుంటూనే ఆశ్చర్యంగా ఉందని ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి అప్పటినుండి భక్తులు రావడం అమ్మవారి దయవలేనని ఇంతటి బృహత్తరమైన కార్యక్రమానికి ఇంత అద్భుతమైన దేవాలయానికి మమ్మల్ని ఆహ్వానించడం మాకు ఎంతో సంతోషంగా ఉన్నదని తెలిపారు.

కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ కోశాధికారి సిద్ధి నవీన్, వాసవి యూత్ క్లబ్ అధ్యక్షులు జిల్లా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కోశాధికారులు కొమరవెల్లి సంపత్, కాపర్తి సంతోష్ కుమార్, వాసవి క్లబ్ నాయకులు గంగిశెట్టి ఉమేష్, పడకంటి రవీందర్, సిరిపురం సత్యనారాయణ, కైలాస ప్రశాంత్, గందె సంతోష్, తేరళ రాజు, సామ శ్రీధర్, తదితర ఆర్యవైశ్య నాయకులు, పాల్గొన్నారు

# పెద్దగూడెం తాండలో తుల్జా భవాని ఉత్సవం



**– పాల్గొన్న డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): వనపర్తి మండలం, పెద్దగూడెం తాండ కాంగ్రెస్ నాయకుల పిలుపు మేరకు తుల్జా భవాని ఉత్సవంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొని అమ్మ భవానికి కొబ్బరికాయ కొట్టి వర్షాకాలం వర్షాలు మంచిగా కురిసి పంటలు మంచిగా పండాలని తాండవాసులు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవంలో రవి నాయక్, భాస్కర్, శంకర్ నాయక్, పెద్దమందడి మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు, తాండవాసులు, తదితరులున్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు తనిఖీ



**– నిర్వహించిన అదనపు కలెక్టర్‌పి. బెన్ షాలోమ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): బుధవారం నాడు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పి. బెన్ షాలోమ్ పోచంపల్లి మండలంలోని గౌసుకొండ, భీమనపల్లి గ్రామాలలోని ధాన్యం కొను గోలు కేంద్రాలను తనిఖీ చేశారు. తూకం పనులను వేగంగా చేయాలని, మిల్లుల్లో లారీలను త్వరగా అన్లోడ్ చేసేలా చర్యలు తీసుకో వాలని ఆదేశించారు. వెంట తహశీలుదారు శ్రీకాంత్ రెడ్డి, ఆర్ఐ. వెంకటరెడ్డి, కేంద్రం నిర్వాహకులు బాల్రెడ్డి, రైతులు, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ విప్ ను కలిసిన ఐఎన్టియుసి-327 నాయకులు



రాజపేట, మే 29(తీన్మార్ న్యూస్): ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ను ఐ ఎన్టియూసీ బుధవారం యాదగిరిగుట్ట తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి -327 భువనగిరి డివిజన్ సెక్రటరీ క్యార నర్సింగరావు, భువనగిరి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంజ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం కెసిఆర్ ను కలిసిన భాను ప్రకాష్ గౌడ్



రాజాపేట, మే 29(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ అధినేత, రాష్ట్ర మొదటి సీఎం ప్రస్తుత మాజీ సీఎం కేసిఆర్ ను బుధవారం వివంత డెవలపర్స్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాండవుల భాను ప్రకాష్ గౌడ్ ఆయన ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన కెసిఆర్ ను ఘనంగా సన్మానించారు.

# ఖమ్మం నగర్ హోటళ్లపైఅధికారుల దాడులు

ఖమ్మం:నగరంలోని బైపాస్ రోడ్డు లో ఉన్న శ్రీశ్రీ,రెస్ ఇన్,హవేలీ హోటల్ లో ఫుడ్ సేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ ఆకస్మిక తనిఖీలుజరిపారు. హోటల్ లో పూర్తిగా నిల్వ చేసిన ఆహారం వినియోగదారులకు అందిస్తున్న గుర్తించారు. వంటకు ఉపయోగించే కొబ్బరి పొడి, నూడుల్స్ వంటి రా మెటీరియల్ కూడ కల్తినే . హోటల్ సీజ్ చేస్తానని హోటల్ యాజమా న్యాన్ని సిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వీ. జ్యోతిర్మయి హెచ్చరించారు.వినియోగదారులకు విక్రయించేందుకు తయారు చేసి నిల్వ ఉంచిన పలు చికెన్ కబాబ్‌లను కాల్వలో పారవేయిం చారు

# నూతన విద్యా సంవత్సరంలో గిరిజన ఆశ్రమ పాఠశాల పై అధికారులు దృష్టి సాగించండి

**- విద్యార్థుల తల్లిదండ్రులకు నాణ్యమైన విద్య అందిస్తామని భరోసా ఇవ్వాలి**

**- బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ డిమాండ్**



వనపర్తి ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం లో ఉన్నత విద్యకు ప్రాధాన్యత పెరగాలి. గత సంవత్సరం ఘనపురం బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాలలో ప్రిన్సిపల్ మరియు టీచర్ల గ్రూప్ రాజకీయాల వల్ల గిరిజన బిడ్డలు నాణ్యమైన విద్యకు దూరమైయ్యారు. గత విద్యా సంవత్సరంలో జరిగిన పొరపాట్లు ఉన్నత అధికారుల దృష్టి కి డిటిడివో మరియు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన చర్యలు శూన్యం. నూతన విద్యా సంవత్సరం లో విధుల పట్ల నిర్లక్ష్యం గా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకొవాలే కేవలం పల్లి పట్టి అడిగాడు సాకుతో పి.రాకేష్ 8వ తరగతి చదువుతున్న విద్యార్థికి టీసి.ఇచ్చి ఇంటికి పంపిన ఘనత ఇంచార్జ్ హెచ్.యం. శ్రీ దేవి మరియు ఉపాధ్యాయులది. విద్యార్థుల యొక్క మానసిక ఇబ్బందికి గురి చేసే వారు సదరు ఉపాధ్యాయులు. ఈ అంశం పై పాఠశాలలో పని చేసే ట్రైబల్ వెల్ఫర్ ఆఫీసర్ దగ్గర కు తీసుకొని వెళ్లిన అధికారులలో ఉపాధ్యాయు లలో మార్పు లేదు. ఇప్పుడు విద్యా సంవత్సరం లో అక్కడ ఉన్న ఉపాధ్యాయులపై విచారణ జరిపి ఉపాధ్యాయులని బదిలీ చెప్పటాలని విద్యార్థులకు వారి తల్లీ దండ్రులకు నాణ్యమైన విద్యా అందిస్తామని భరోసా ఇవ్వాలి. భవిష్యత్ లో విద్యా వ్యవస్థ లో మార్పు మంచి విద్య అందుబాటు తెచ్చేందుకు జిల్లా కలెక్టర్ కఠిన చర్యలు తీసుకోవాలని బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు శివ నాయక్ కోరారు.

# స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లు వర్గీకరణకు సానుకూలత

**- వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి సలహాదారులు వేము నరేందర్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం, మే 29(తీన్మార్ న్యూస్): హైదరాబాద్, వెనకబడిన తరగతుల స్థానిక సంస్థల రిజర్వేషన్లను ఏ,బి,సి,డి వర్గీకరణ చేయాలని బుధవారం రోజు హైదరాబాద్ మాదాపూర్లో వేము నరేందర్ రెడ్డిని తన నివాసంలో వివిధ వృత్తి సంఘాల రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేసారు. వేము నరేందర్ రెడ్డి స్పందిస్తూ స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ అంశం న్యాయమైనదని, వాటిని అందరికీ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని మీరు కోరిన అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొస్తానని వారు సంఘాల ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో బిసి ఏ కులాల పరిరక్షణ సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ బాగయ్య, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య, మేదరి మహేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్రిగల శ్రీనివాస్, తెలంగాణప్రదేశ్ గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడప శ్రీహరి, యూత్ ప్రెసిడెంట్ సుధాకర్, వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విగ్నేష్, తెలంగాణ నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవరకొండ నాగరాజు, తెలంగాణ క్షౌరవృత్తిదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చెన్నారం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

# కంప్యూటర్ శిక్షణ పొందిన అభ్యర్థులకు సర్టిఫికెట్ లు అందజేత






కనగల్, మే 29(తీన్మార్ న్యూస్): మండలంలోని జి.యడవల్లి గ్రామంలో ఐరా ఫౌండేషన్ ఆర్థిక స హకారంతో యడవల్లి యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని విద్యార్థులకు 15 రోజుల ఉచిత కంప్యూటర్ బేసిక్స్ శిక్షణ ఇచ్చి, శిక్షణ అనంతరం ఈ రోజు విద్యార్థి, విద్యార్థినులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రామ పెద్దలు దోటి సైదులు మాట్లాడుతూ పేదరికంలో పుట్టి, నేడు సాఫ్ట్ వేర్ ఇంజినీర్ గా అమెరికాలో స్థిరపడిన మన గ్రామానికి చెందిన చెరుపల్లి వెంకటేషం శిక్షణ కొరకు కంప్యూటర్ లు డొనేషన్ చేయడం చాలా అభినందనీమని, అలాగే యడవల్లి యూత్ ఫౌండర్ మరియు కంప్యూటర్ శిక్షణ ట్రైనర్ కోర్వి శ్రీనివాస్ చేసే స్వచ్ఛంద సామజిక సేవలు గ్రామ అభివృద్ధికి దోహదపడతాయాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు ముచ్చపోతుల నరేష్, ప్రధాన కార్యదర్శి తోరకొప్పుల శేఖర్, శివదుర్గ ఫౌండేషన్ చైర్మన్ పర్సనబోయిన వెంకటేష్, ముదిరాజ్ గ్రామ అధ్యక్షులు బొమ్మకంటి శివ, యూత్ కమిటీ సభ్యులు కట్ట హరిబాబు, బొమ్మకంటి లింగస్వామి, పర్సనబోయిన మోహన్, కాడింగు ముత్యం, పోలె అనిల్, మల్లెబోయిన రమేష్, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేయూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**పీడీఎస్యూ ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ డిమాండ్**

**ఇన్చార్జి విసికి పిడిఎస్యు ఆధ్వర్యంల వినతి పత్రం అందజేత**



హన్మకొండ కేయు, మే 29 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ లో ఇన్చార్జి విసి వాకాటి కరుణకి పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ కార్యవర్గం ఆధ్వర్యంలో యూనివర్సిటీ సమస్యల మీద వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు కాకతీయ యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్ మాట్లాడుతూ ఇవ్వాలా కాకతీయ యూనివర్సిటీ గేటు లోకి రాక ముందుకే సమస్యలు స్వాగతం పలికె స్థితి ఉన్నదన్నారు. గత విసి తాటికొండ రమేష్ పాలన మొత్తం కూడా యూనివర్సిటీ భ్రష్టు పట్టించారన్నారు. మెస్ కార్డు డిపాజిట్ పేరుతో 2000 నుండి డిపాజిట్లను 12 వేలకు పెంచి విద్యార్థుల పై మోయలేని భారం వేసారని అన్నారు. తక్షణమే వీటిని తగ్గించాలన్నారు యూనివర్సిటీ భూములు కబ్జా అవుతుంటే పట్టించుకోకుండా వీసీ రమేష్ యూనివర్సిటీని భ్రష్టు పట్టించారన్నారు. సైన్స్ డిపార్ట్మెంట్లో కనీస ల్యాబ్స్ కూడా లేని స్థితి ఈరోజు యూనివర్సిటీలో ఉందన్నారు. చదువు చెప్పడానికి ప్రొఫెసర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని యూనివర్సిటీ అభివృద్ధి చేయడమే మా లక్ష్యం అన్న కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి యూనివర్సిటీలకు రెగ్యులర్ వీసీ లను నియమించి ఖాళీగా ఉన్న టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. పెంచిన పరిశోధక విద్యార్థుల అడ్మిషన్ ఫీజులను గతంలో ఉన్నట్టు తగ్గించాలని దీని ద్వారా పరిశోధన విద్యార్థులకు సహకరించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత

**- తండ్రి చేతుల మీదుగా అందజేసిన మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి**



రామన్నపేట, మే 29(తీన్మార్ న్యూస్): మండలంలోని వెల్లంకి గ్రామ శివాలయ ప్రాంగణంలో నివసిస్తున్న తీరందాసు కమలమ్మ బుదవారం మరణించడంతో విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ఆమె దహన సంస్కారాల కోసం రూ.5000/- రూ నగదు వారి తండ్రి ఎడ్ల సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పున్న వెంకటేశం, పిట్టా మహేందర్ రెడ్డి నాయకులు వరికుప్పల భాస్కర్, మేకల నరేష్, తాటిపాముల లింగస్వామి, ప్రజలు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి**



నల్లగొండ జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కత్తుల లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నాడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల కమిటీ ఆధ్వర్యంలో చిట్యాల ఏపీఓ కి పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపాధి హామీ లో పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో క్రమేపి నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మనెంట్ చేస్తామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్న పట్టించుకోకపోవడం దారుణమని, వెంటనే ఉపాధి సిబ్బందిని పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు పెరుగుతున్న దరల కనుగుణంగా దినసరి కూలి 600 రూపాయలు ఇచ్చి, ప్రతి కుటుంబానికి 200 రోజులు పనులు కల్పించాలని, ఉపాధి హామీ ఫీల్ అసిస్టెంట్లను పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుడిసె లక్ష్మీనారాయణ, జోగు లక్ష్మయ్య, ఉపాధి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# వర్కర్స్ కమిటీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడుప మహేష్



వరంగల్ జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): జాతీయ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ వరంగల్ జిల్లా కార్యనిర్వాక అధ్యక్షునిగా నగరంలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ ప్రాంతానికి చెందిన అడుప మహేష్ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఫౌండర్స్, జాతీయ అధ్యక్షుడు గుల్విందర్ మెహతా ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ అలీ మహేష్ కు నియామక ఉత్తర్వులు అందించారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ మహేష్ గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తూ సాధారణ కార్యకర్త స్థాయి నుండి పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ స్థాయికి ఎదిగారని అన్నారు. ఆయన సేవలను గుర్తించిన నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఆయనను వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగిందన్నారు. అనంతరం అడుప మహేష్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి పదవి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. తాను పదవిని ఒక హెూదాగా కాకుండా బాధ్యతగా భావించి పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనకు పదవి రావడానికి కృషిచేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వర్కర్స్ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు షబ్బీర్ అలీ, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పట్ల పూర్తి అవగాహన పొందాలి

**- జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జేండగే సూచన**



భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పట్ల పూర్తి అవగాహన పొందాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులకు సూచించారు. బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో కౌంటింగ్ ఎ.ఆర్.ఓలు., కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్లకు పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ జూన్ 4 తేదీన భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల సందర్భంగా జరిగే కౌంటింగ్ ప్రక్రియలో 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించి ప్రత్యేక హాలులో పోస్టల్ బాలెట్ లెక్కింపు కోసం 14 టేబుల్స్ ద్వారా లెక్కింపు జరుగుతుందని, ప్రతి టేబుల్ కు తహశీలుదారు స్థాయి ఎ.ఆర్.ఓ ., ఒక కౌంటింగ్ సూపర్వైజరు, ఇద్దరు కౌంటింగ్ అసిస్టెంట్ సూపర్వైజర్లు నియమించడం జరిగిందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ విధానంలో పోలింగ్ విధులలో వున్న సిబ్బంది, అలాగే హెూమ్ ఓటింగ్ రెండు రకాలు ఉంటాయని, అలాగే ఇటిపిబిఎస్ (ఎలక్ట్రానిక్ ట్రాన్సిమిటెడ్ పోస్టల్ బ్యాలెట్ సర్వీస్) సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని, అందుకోసం పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుపై పూర్తి అవగాహన పొందాలని, ఏమైనా అనుమానాలుంటే మరొకసారి అడిగి నివృత్తి చేసుకోవాలని తెలిపారు. కౌంటింగ్ రోజున ఉదయం 6.00 గంటల వరకు మీకు కేటాయించిన టేబుల్స్ వద్ద హాజరు కావాలని, లెక్కింపు ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.



# గ్రూప్-I ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ శశాంక**



ఇబ్రహీంపట్నం, మే 29(తీన్మార్ న్యూస్): జూన్ 9న నిర్వహిస్తున్న గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలను అనుసరిస్తూ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ తో కలిసి గ్రూప్-%×% ప్రిమిలినరి పరీక్ష నిర్వహణ ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్-%×% ప్రిలిమినరీ పరీక్షలు పకడ్బందిగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయో మెట్రిక్ పద్ధతిన పరిక్షలు నిర్వహిస్తున్నరని అన్నారు. మొత్తం సెంటర్లు 93 సెంటర్లలో, 55,692 మంది గ్రూప్-%×% పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి పరీక్షా కేంద్రాలలో పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి పొరపాట్లకు తావియ్యరాదని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. టాయిలెట్స్, త్రాగునీరు, ఫాన్స్, లైట్స్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫికేషన్ క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్కడ ఎలాంటి తప్పిదాలు జరగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. ఎగ్జామ్ క్యాంపస్ లోకి చీఫ్ సూపరింటెండెంట్ కు తప్ప ఎవరికి సెల్ ఫోన్ తీసుకెళ్లేందుకు అనుమతించవద్దని తెలిపారు. డిపార్ట్మెంటల్ అధికారులు పరీక్ష రోజున ఉదయం 8.00 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ యొక్క సమావేశంలో రీజినల్ కోఆర్డినేటర్లు డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 31 లోగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే ఆదేశాలు జారీ**





భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జండగే అధికారులను ఆదేశించారు. బుధవారం నాడు ఆయన పోచంపల్లి మండలం, శివారెడ్డిగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోళ్లను పరిశీలించారు. కొనుగోలు పూర్తి కావస్తున్నందున ఈరోజు కొనుగోలు కేంద్రాన్ని మూసివేయాలని, జిల్లా వ్యాప్తంగా ఈనెల 31 లోగా ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రామలింగాలపల్లి గ్రామంలోని కన్యకాపరమేశ్వరి రైస్ మిల్లులో ధాన్యం అన్ లోడింగ్ పనులను పరిశీలించారు. త్వరగా ధాన్యం అన్లోడ్ చేసుకొని తిరిగి లారీలను పంపాలని, ట్రక్ షీట్లను వెంటనే నమోదు చేయాలని, రైతుల ఖాతాలలో డబ్బులు త్వరగా అయ్యేలా చూడాలని ఆదేశించారు. వెంట సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు గోపికృష్ణ, జిల్లా సరఫరాల అధికారి శ్రీనివాసరెడ్డి, తదితరులు ఉన్నారు.

# కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా పరిశీలించాలి

**– జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే సూచన**





భువనగిరి జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): కౌంటింగ్ ప్రక్రియను నిశితంగా గమనించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. బుధవారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో జూన్ 4 న జరిగే కౌంటింగ్ ప్రక్రియపై మైక్రో అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి విధులపై అవగాహన కల్పించారు. కంట్రోల్ యూనిట్లతో పాటు పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు పరిశీలనకు మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, రిజల్టు ప్రక్రియను ఎప్పటికప్పుడు నమోదు చేసుకోవాలని, జనరల్ అబ్జర్వర్ కు నివేదికలు సమర్పించాలని సూచించారు. జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శోభారాణి, జిల్లా లీడ్ బ్యాంకు అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలి

**– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్ డిమాండ్**

**– జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ కు ఎస్ఎఫ్ఐ వినతి**



ఖమ్మం జిల్లా ప్రతినిధి, మే 29(తీన్మార్ న్యూస్): అనుమతులు లేకుండా ఇంటర్నేషనల్ సిలబస్, హోర్డింగ్స్ పెట్టి ప్రచారం చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలనీ, అనుమతులు లేకుండా స్కూలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, డీఈవోకు కలెక్టర్ ఆదేశం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పర్మిషన్లు లేకుండా ఇంటర్నేషనల్ సిలబస్ లో పేరుతో వివిధ ప్రోగ్రాముల పేర్లతో పర్మిషన్ లేకుండా జిల్లా వ్యాప్తంగా హోర్డింగ్స్ పెట్టి ప్రచారాలు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై, అదేవిధంగా పర్మిషన్ లేకుండా ఖమ్మం జిల్లాలో నడుపుతున్న విద్యాసంస్థలపై కూడా చర్యలు తీసుకోవాలని అలాగే జిల్లా విద్యాశాఖ అధికారులు పర్మిషన్ లేకుండా పాఠశాలలు నడుపుతున్న కూడా వారు లక్షల రూపాయల ఫీజులు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి దండుకుంటున్న పట్టించుకోవడం లేదని ఆయన అన్నారు.సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ పర్మిషన్ లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డీఈఓ కి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, రాజు, జిల్లా సహాయ కార్యదర్శి సంగీత, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**




తాడ్వాయి, మే 29 (తీన్మార్ న్యూస్): ఊరట్టం గ్రామ సమీపంలో ఉన్న తూముల వాగు వద్ద కరకట్ట నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శబరిష్ తో కలిసి ముంపు ప్రాంతమైన ఉరట్టం గ్రామాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలను దృష్టిలో ఉంచుకొని ఊరటం గ్రామ సమీపంలో ఉండే తూముల వాగు కోతకు గురిఅవుతుండడంతో ఈ ప్రాంతంలో సీసీ వాల్ నిర్మించాలని వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట కరకట్ట నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ కార్యనిర్వాహక అధికారి కె నారాయణను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ రవీందర్, తాడ్వాయి మండల డి ఈ సదయ్య, ఏ ఈ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో కాడెద్దు మృతి

**ణకు జరిగిన అన్యాయం మరొకరికి జరగద్దు**

**విద్యుత్ అధికారులను కోరిన బాధిత రైతు**

**బాధిత రైతుకు న్యాయం చేయాలని గ్రామస్థుల డిమాండ్**



వెంకటాపూర్, మే 29 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా, వెంకటాపూర్ మండలం, ఇంచేంచెర్వుపల్లి గ్రామంలో సముద్రాల సమ్మయ్య (60) అనే రైతుకి చెందిన కాడెద్దులను బుధవారం మేతకు తీసుకవెళ్లిన క్రమంలో అందులో ఒక కాడెద్దు లెవెన్ కేవీ కరెంట్ తీగలు తాకి అక్కడికక్కడే మృతి చెందింది. ఎంతో ప్రేమగా కన్న బిడ్డలాగా చూసుకున్న తన ఎద్దు తన కండ్ల ముందే చనిపోయేసరికి రైతు రోదించాడు. రైతు గత సంవత్సరం ఒక్క ఎద్దును తొంభై వేల ఖరీదు పెట్టి కొనుగోలు చేయడం జరిగింది. ప్రభుత్వం ద్వారా తనకు తగిన న్యాయం చేయాలని రైతు వేడుకున్నాడు. ఆయొక్క రైతు నాకు జరిగిన ప్రాణ నష్టం వేరే ఒక రైతుకు జరగకూడదు అని కరెంట్ వారిని కోరడం జరిగింది. ఆ బిద రైతును ప్రభుత్వం ఆదుకోవాలి అని గ్రామ ప్రజలు వారి యొక్క ఆవేదనను వెళ్ళబుచుకోవడం జరిగింది.

# చదువుతోనే సమాజ మార్పు సాధ్యం

**ముగిసిన మెపా సమ్మర్ క్యాంపు**

**పాల్గొన్న మెపా రాష్ట్ర కమిటీ బాధ్యులు**

**క్యాంపు నిర్వహణపై మెపాను అభినందించిన విద్యార్థుల తల్లిదండ్రులు**




హన్మకొండ, మే 29 (తీన్మార్ న్యూస్): సమాజ మార్పు జరగాలన్నా.. తద్వారా కుటుంబ ఆర్థిక అభివృద్ధి జరగాలన్న ఆయా కుటుంబాల్లోని పిల్లలు ఉన్నత చదువులు చదవాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. ఈ మేరకు మెపా ఆధ్వర్యంలో గత నెల రోజులుగా నిర్వహించిన మెపా సమ్మర్ క్యాంపు ముగింపు కార్యక్రమం బుధవారం హనుమకొండ నక్కలగుట్ట లోని వివేకానంద పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్య తో ఏదైనా సాధించవచ్చు అని అన్నారు.ముదిరాజ్ కుటుంబాల్లో ఎక్కువ శాతం మంది ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే చదువు ఆపేస్తున్నారని అన్నారు. అలాంటి వారికీ మెపా అండగా ఉంటుందని ఈ సందర్భంగా ఆయన భరోసా కల్పించారు. రానున్న కాలం లో మెపా ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి శిబిరాలు అటు ఆన్లైన్, ఆఫ్లైన్ లో ఏర్పాటు చేస్తామనిలి చెప్పారు. మెపా ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమ్మర్ క్యాంపునకు విద్యార్థులను పంపించి వారి అభ్యున్నతికి, శిబిరం విజయవంతం కావడానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. నెలరోజుల పాటు విద్యార్థుల కోసం సుదూర ప్రాంతాల నుండి వచ్చి విద్యార్థులకు వివిధ అంశాలు బోధించిన గురువులకు ధన్యవాదములు తెలిపారు. సమ్మర్ క్యాంపు నిర్వహణకు తమ పాఠశాలలో అవకాశం కల్పించిన వివేకానంద పాఠశాల కరస్పాండెంట్, కార్యక్రమ ముఖ్య అధితి డా.పాక వెంకటేశ్వర్లుకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా పాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ సేవ చేయడం గొప్ప విషయం అన్నారు. మెపా కు ఎల్లపుడు తమ సహకారం ఉంటుందని, విద్యార్థులు సమాజ సేవకులుగా మారాలని అన్నారు. ఈ సందర్భంగా శిబిరంలో బోదించిన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మెపా చేస్తున్న ఈ కార్యక్రమానికి ఎల్లపుడు సహకారం అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా క్యాంపు లో బోదించిన ఉపాధ్యాయులను మెపా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సత్కారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర కమిటీ కార్యదర్శులు నీరటి రాజు ముదిరాజ్, సింగారపు రామకృష్ణ ముదిరాజ్, దండు చిరంజీవి ముదిరాజ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు నూనె శివకుమార్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి– అమ్మగారి శ్యాం సుందర్, వినోద్, పులి లావణ్య, హనుమకొండ గౌరవ అధ్యక్షులు రావుల రానాప్రతాప్, ములుగు జిల్లా కన్వీనర్ అచ్చునూరి కిషన్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు పులి సదానందం, శిబిరంలో బోదించిన ఉపాధ్యాయులు ధర్మదేవ్, కుక్కల శ్రీనివాస్, శీలం నీరజ, రాము, రవళి, రణధీర్, నాగేశ్వరావు, నీలం శ్రీధర్ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభాకర్, సంపత్, తిరుపతి, సురేష్, కుమారస్వామి, సుభాష్లి, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తగూడెంలో జరిగే బొడ్రాయి మొదటి వార్షికోత్సవం





**– హాజరైన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**– అనంతరం ప్రత్యేక పూజలు**

రామన్నపేట, మే 29(తీన్మార్ న్యూస్): మండలంలోని కొత్తగూడెం గ్రామంలో బొడ్రాయి మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భగవంతుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ**

**గడువులోపు ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండాలి**




ములుగు, మే 29 (తీన్మార్ న్యూస్): అమ్మ ఆదర్శ పాఠశాలల పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, గడువులోపు ఏకరూప దుస్తులు సిద్ధంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డీఈవో పాణిని, ఐటీడీఏ డీడబ్ల్యూ పొంచం లోతో కలిసి అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత గడువులోపు పూర్తిచేయాలని , ఏకరూప దుస్తులు గడువులోపు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో జరుగుతున్న పనుల పురోగతి గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, సుందరీకరణ పనులు పూర్తయ్యాయని, మిగతా పాఠశాలల్లో కొనసాగుతున్న మరమ్మతుల పనులను సకాలంలో త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. ప్రధానంగా పాఠశాలల్లో తాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం వంటి ప్రాథమిక అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ సమావేశంలో డి డబ్ల్యు ఓ స్వర్ణలత లెనిన్, డిసిపిఓ ఓంకార్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం పనులను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలి**



కన్నాయిగూడెం, మే 29 (తీన్మార్ న్యూస్): ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేసి పని ప్రదేశంలో కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం కన్నాయిగూడెం మండలం ఐలాపురం గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను జిల్లా అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీల హాజరు పట్టిక, పని ప్రదేశంలో త్రాగునీరు, నీడ, తదితర మౌలిక సదుపాయాల కల్పన పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎండల ప్రభావం ఎక్కువగా ఉన్నందున ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సంబంధిత ఉపాధి హామీ పథకం సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఐలాపురం గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులతో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సంఘ సభ్యులకు జీవన ఆర్థిక పరిస్థితి ఏ విధంగా మెరుగుపరచుకోవాలో పలు సూచనలు చేశారు. ఐలాపురం గ్రామంలోని భీమ్ చిల్డ్రన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నడుస్తున్న గిరిజన పాఠశాలను, ఐటీడీఏ ఆశ్రమం పాఠశాలల పరిస్థితులను పరిశీలించి వచ్చే విద్యా సంవత్సరంలోపు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చూడాలని, గ్రామంలో పారిశుధ్య పనులు నిరంతరం జరగాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి






గోవిందరావు పేట, మే 29 (తీన్మార్ న్యూస్): జిల్లాలోని ముంపు ప్రాంతాల రక్షణకు పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. బుధవారం గోవిందరావు పేట మండలంలోని ప్రాజెక్ట్ నగర్ గ్రామాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి షభరిష్ తో కలిసి సందర్శించి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గత వర్షం కాలంలో కురిసిన భారీ వర్షాలను అంచనా వేసి ప్రాజెక్ట్ నగర్ గ్రామం ముంపుకు గురి కాకుండా ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై గ్రామస్తులతో మాట్లాడారు, వాటికి సంబంధించిన పటిష్ట ప్రణాళికలు సిద్ధం చేసి తమకు వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ గ్రామస్తులతో మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం వెంటనే పనులు ప్రారంభం ఔతాయని, ఎవరు అదోళన చెద్దవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ కే.నారాయణ, గోవిందరావు పేట మండల డి ఈ సి హెచ్ శ్రీనివాస్, తాడ్వాయి మండల డి ఈ సదయ్య , ఏ ఈ హర్షద్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు .

# భారీగా పెరిగిన సింగరేణి లాభాలు

హైదరాబాద్: ఎప్పుడూ లేని విధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో సింగరేణి 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సాధించింది. ఈ ఏడాది అనుకున్న విధంగా ఉత్పత్తి సాధించడంతో పాటు వ్యాపారం కూడా సాగడంతో లాభాలు భారీగానే వస్తాయని కార్మికులు భావిస్తున్నారు. రూ.3 వేల కోట్ల మేర లాభాలు వస్తాయని అంచనా వేస్తున్నారు. గత ఏడాది లాభాల్లో కార్మికులకు 32 శాతం ఇవ్వగా ఈ ఏడాది ఇంకా ఎక్కువ ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. సింగరేణి సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరంలో భారీగా బొగ్గు ఉత్పత్తి చేసింది. 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంగా నిర్దేశించుకున్న సింగరేణి 70.02 మిలియన్ టన్నుల వార్షిక లక్ష్యాన్ని సాధించింది.అంతకు ముందు ఏడాది 67.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఆ ఏడాది రూ.2,222 కోట్ల లాభాలను ఆర్జించింది. 70.02 మిలియన్ టన్నుల లక్ష్యం సాధించిన సింగరేణి సంస్థ గడిచిన ఏడాది రూ.37 వేల కోట్ల వ్యాపారం చేసినట్లు అంచనా వేస్తోంది. ఇటు బొగ్గు ఉత్పత్తి పెరగడంతో పాటు వ్యాపారం ఎక్కువగానే సాగడంతో లాభాలు ఎక్కువగా ఉంటాయని కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ.3 వేల కోట్ల లాభాలు ఉంటాయని చెబుతుండగా, వాస్తవ లాభాలు ప్రకటిస్తే మరింత ఎక్కువగా పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.దేశంలో మరే ఇతర బొగ్గు కంపెనీలో లేని విధంగా సింగరేణి సంస్థ ప్రతి ఏడాది తనకు వచ్చిన నికర లాభాల్లో కొంత శాతం వాటాను లాభాల బోనస్‌గా కార్మికులకు పంచుతోంది. తెలంగాణ ఆవిర్భవించిన తర్వాత గతంలో కన్నా ఎక్కువ శాతం లాభాల వాటా బోనస్‌ను ప్రకటిస్తూ వస్తున్నారు. తెలంగాణ రాక ముందు 2013-14లో ఇది 20 శాతం ఉండగా, తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014-15లో 21 శాతం, 2015-16లో 23 శాతం (245.21 కోట్లు) 2016-17లో 25 శాతం (98.85 కోట్లు), 2017-18లో27 శాతం (327.44 కోట్లు), 2018-19లో 28 శాతం (493.82 కోట్లు), 2020-21లో 29 శాతం (79.07 కోట్లు), 2021-22లో 30 శాతం (368.11 కోట్లు) ప్రకటించారు. గత ఆర్థిక సంవత్సరం (2022-23) సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలు రూ.2,222 కోట్లలో 32 శాతం రూ.711.18 కోట్లను లాభాల బోనస్ గా కార్మికులకు చెల్లించారు.వాస్తవానికి లాభాల ప్రకటన ప్రతి ఏడాది ఆలస్యమే అవుతోంది. మార్చితో ఆర్థిక సంవత్సరం ముగుస్తుంది. సంస్థ ఆడిటింగ్ ముగిసిన వెంటనే సంస్థ చేసిన వ్యాపారం, లాభాలు ప్రకటించాలి. కానీ, సంస్థ ఈ విషయంలో ప్రతి ఏడాది ఆలస్యం చేస్తోంది. దసరా సమయంలో కార్మికులకు ఈ లాభాలు చెల్లిస్తున్నారు. ఈ ఏడాది ముందుగానే ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భావిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సింగరేణి లాభాలు ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ ఏడాది అనుకున్న సమయానికి కంటే ముందే లాభాలు కార్మికులకు పంపిణీ చేయనున్నారు. అయితే, ప్రతి ఏడాది పెంపు లాగానే గత ఏడాది 32 శాతం కంటే పెంచాలని కార్మికులు కోరుతున్నారు. అదే జరిగితే దాదాపు రూ.900 కోట్ల మేర లాభాలు పంపిణీ జరగనుంది.

# జిల్లాను కల్తీ రహిత విత్తనాల జిల్లాగా తీర్చిదిద్దాలి

**రాబోయే 30 రోజులు చాలా కీలకం..**
**పోలీసు అధికారులు అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలి..**
**పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ**

సిద్దిపేట : దుకాణాల్లో ఏజెంట్లు, మధ్యవర్తుల ముసుగులో కల్తీ విత్తనాలు విక్రయిస్తే క్రిమినల్ కేసులు,నకిలీ విత్తనాల విక్రయాలలో తరచూ కేసులు నమోదైతే పీడీ యాక్ట్ అమలు,అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దులో నిఘా వ్యవస్థ పటిష్టం,నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం,నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం.నకిలీ విత్తనాలలో ఎంతటి వారున్నా వదిలిపెట్టం,సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు పోలీస్ స్టేషన్లో వారీగా ఏర్పాటు స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బందితో కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్ బి. అనురాధ ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూనకిలీ విత్తనాలు మరియు పురుగుల మందులను అరికట్టుట గురించి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల స్థాయిలో మండల అగ్రికల్చర్ అధికారి మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఇరువురు సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు.ప్రతి గ్రామం నుండి నకిలీ విత్తనాలు మరియు పురుగుల మందుల పై ఇన్ఫర్మేషన్ వచ్చే విధంగా రైతులతో సత్సంబంధాలు కొనసాగించాలని సూచించారు. గత మూడు సంవత్సరాల నుండి నకిలీ విత్తనాలు అమ్మిన వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. మరియు యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనించడం జరుగుతుంది. సంబంధిత నిందితులను బైండోవర్ చేయాలని సూచించారు.నకిలీ విత్తనాలు కలిగి ఉన్నా అమ్మిన వ్యక్తుల పై పీడీ యాక్ట్ చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుంది. జిల్లాలో ఏ ఒక్క రైతుకు కూడా నకిలీ విత్తనాలతో మోసపోకుండా చూసే బాధ్యత వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు సూచించారు.రాబోవు, నెల రోజులు చాలా కీలకమని ట్రాన్స్పోర్ట్స్ మరియు ఫర్టిలైజర్ షాప్, సీడ్స్ షాప్స్ పై నిఘా ఉంచాలని, పాత నేరస్తుల యొక్క కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని అధికారులకు సూచించారు.మండల స్థాయిలో వ్యవసాయ అధికారులు, సిబ్బంది పోలీస్ అధికారులు సిబ్బంది ఒక వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని ప్రతి విషయం షేర్ చేసుకుని సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు.షాప్ పేరు లేకుండా విత్తనాలు అవ్మే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారుగ్రామాలలో తిరుగుతూ విడి విత్తనాలు అమ్ముతారు ఎట్టి పరిస్థితిలో కొనుగోలు చేయవద్దని రైతులకు సూచించారు.సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ షాప్ నుండి విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు.విత్తనాలు మరియు పురుగుల మందుల గోదాములు ఎక్కడెక్కడ ఉన్నాయో పూర్తి అవగాహన ఉండాలని గోదాముల పై నిఘా ఉంచాలని సూచించారు.రాష్ట్రస్థాయిలో టాస్పోర్స్, ఇంటలిజెన్స్ టీమ్స్ ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది.నకిలీ విత్తనాలు నకిలీ పురుగు మందులు జిల్లాలో ఉండకుండా ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు.విపిఓ,విలేజ్ పోలీస్ ఆఫీసర్, సంబంధిత గ్రామ రైతులతో మాట్లాడి నకిలీ విత్తనాలు గురించి ఆరా తీయాలని సూచించారు.వ్యవసాయ అధికారులు పోలీసు అధికారులు కలిసి సమన్వయంతో విధులు నిర్వహించి నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు జిల్లాలో లేకుండా రూపుమాపాలని సూచించారు.జిల్లా ప్రజలకు, రైతులకు ఎవరైనా నకిలీ విత్తనాలు, నకిలీ పురుగుల మందులు అమ్ముతున్నారని సమాచారం ఉంటే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ వాట్సాప్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని కమిషనర్ సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ అధికారులు, సిబ్బంది ఎస్బి ఇన్స్పెక్టర్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మండి బిర్యానీ తిని ఆసుపత్రి పాలైన కుటుంబం.!

**బిర్యానీ తినడంతో వాంతులు, విరోచనాలు.!**
**కలుషిత ఆహారం తిని 8 మందికి అస్వస్థత.!**
**శంషాబాద్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైనం.!**
**కలుషిత ఆహారం తినడం వల్లనే ఫుడ్ పాయిజన్ అయిందన్న వైద్యులు.!**
**వెయ్యి రూపాయల బిర్యానీ బిల్లు లక్ష రూపాయల ఆసుపత్రి బిల్లు.!**

రంగారెడ్డి: పెళ్లి రోజు కదా అని కుటుంబ సభ్యులతో కలసి ఓ వ్యక్తి హోటల్ కు వెళ్ళాడు... బిర్యానీ ఆర్డర్ చేసి తిన్నారు.... కొద్ది సేపటికే వాంతులు, విరోచనాలు అయ్యాయి... అవస్థలు పడి ఆసుపత్రి లో చేరారు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో చోటు చేసుకుంది.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పరిధిలోని అప్పరెడ్డిగూడా గ్రామానికి చెందిన కావాలి నరేందర్ తన పెళ్లి రోజు ఉందని ఈనెల 22వ తేదీన బుధవారం రోజు రాత్రి తొమ్మిది గంటల సమయంలో షాద్ నగర్ పట్టణంలోని సాయిబాబా ఫ్యామిలీ రెస్టారెంట్ లో తన కుటుంబ సభ్యులతో కలిసి మండి బిర్యానీ తిన్నరు తర్వాత ఇంటికి చేరుకున్న క్రమంలో ఒకరి తర్వాత ఒకరికి వాంతులు విరేచనాలు అయ్యాయి దీంతో శంషాబాద్ ని ప్రైవేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు అప్పటికే నరేందర్ కు రక్తపు వాంతులు విరేచనాలు కావడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు ఆయనతోపాటు ఆయన భార్య మంగమ్మ కుటుంబ సభ్యులు దీక్షిత తన్విక అనిరూద్ అభిలాష్ జోష్ణ సాయి శ్రీకర్ మొత్తం ఎనిమిది మందికి అస్వస్థత కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు షాద్ నగర్ పట్టణంలో గత కొంతకాలంగా హోటల్స్ రెస్టారెంట్లు బిర్యాని సెంటర్లు ఎక్కడ కూడా పరిశుభ్రత పాటించకపోవడం నాణ్యత ప్రమాణాలు కూడా లేకపోవడంతో నిర్వాహకులు ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతున్నాయి ప్రతిరోజు ఎక్కడో ఒకచోట బిర్యానీలలో ఈగలు దోమలు పురుగుల కథనాలు వెలుగులోకి వస్తున్న సంబంధిత అధికారులు మాత్రం తాత్కాలికంగానే ఫైన్లు వేసి చేతులు దులుపుకుంటున్నారు

తప్ప ఎక్కడ కూడా తనిఖీలు చేసి కఠిన చర్యలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించకపోవడంతో నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు హోటళ్ల నిర్వాహకులు పెళ్లిరోజు ఉంది కదా బిర్యాని తిని హోటల్లో వెయ్యి రూపాయలు ఖర్చు చేస్తే ఆసుపత్రిలో లక్ష రూపాయలకు దారితీసింది అంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ తో పాటు సంబంధిత అధికారులు షాద్ నగర్ పట్టణంలో ఉన్న హోటల్లో రెస్టారెంట్లు టిఫిన్ సెంటర్ లలో పరిశుభ్రత పాటించని వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు బోజన ప్రియులు..

# కెనరా బ్యాంక్ లో బంగారం మాయం

**రెండు కిలోలు.. 1.44 కోట్లు**

వరంగల్: బ్యాంక్ అప్రైజర్ బంగారాన్ని కాజేసిన ఘటన ములుగు జిల్లాలో వెలుగు చూసింది. బ్యాంక్ ఆడిట్‌లో రెండు కిలోల బంగారం మాయం కావడాన్ని గుర్తించిన అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా మంగపేట మండలంలోని రాజుపేట కెనరా బ్యాంక్ బ్రాంచ్‌లో బంగారం రుణాల్లో మోసాలను గుర్తించారు. బ్యాంక్ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రైతులు, వ్యాపారులు తమ తమ వ్యవసాయ, వాణిజ్య, వ్యాపార, వ్యక్తిగత అవసరాల నిమిత్తం బ్యాంకులో తమ బంగారం తనాఖా పెట్టుకుని రుణాలు తీసుకున్నారు. ఇలా బ్యాంకులో వివిధ వ్యక్తుల నుంచి రెండు కిలోలకు పైగా బంగారం బ్యాంకులో పోగైంది.నర్సంపేట నుంచి మంగపేట మండలంలోని పాలాయి గూడెంకు వలస వచ్చిన సమ్మెట ప్రశాంత్ అనే వ్యక్తి కెనరా బ్యాంక్ లో అప్రైజర్ గా పని చేస్తూ వచ్చాడు. ఆయన ద్వారా చాలామంది బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి రుణాలు తీసుకున్నారు.ఇటీవల కెనరా బ్యాంక్ రాజుపేట బ్రాంచ్ లో వార్షిక ఆడిట్ నిర్వహించారు. ఈ క్రమంలో ఖాతాదారులు గత ఏడాది కాలంలో తాకట్టు పెట్టిన బంగారం లెక్కలను కూడా సంబంధిత అధికారులు తీశారు. ఆడిట్ లెక్కలు చూస్తున్న అధికారులు అందులో ఉన్న రికార్డ్స్ చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు.బ్యాంకులో ఉన్న తాకట్టు లెక్కలకు, నిల్వలకు ఏమాత్రం పొంతన లేదు. దీంతో ఒకటికి రెండు సార్లు లెక్కలేసిన అధికారులు బంగారం గోల్ మాల్ జరిగినట్లు గుర్తించారు. వెంటనే విషయాన్ని బ్యాంక్ మేనేజర్ కిరణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.కంగారు పడిన మేనేజర్ వెంటనే బ్యాంక్ అప్రైజర్ సమ్మెట ప్రశాంత్ ను సంప్రదించేందుకు ప్రయత్నించాడు. అప్పటికే ప్రశాంత్ ఆ గ్రామం నుంచి భార్య, పిల్లలతో కలిసి ఉడాయించినట్లు గుర్తించారు. దీంతో బ్యాంక్ అప్రైజర్ ప్రశాంతే చాకచక్యంగా బంగారాన్ని కొట్టేసినట్లు నిర్ధారణకు వచ్చారు.బ్యాంకు నుంచి మాయమైన బంగారం దాదాపు 2 కిలోల 117 గ్రాముల వరకు ఉంటుందని అధికారులు నిర్ధారణకు వచ్చారు. దాని విలువ సుమారు రూ.1.44 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ మేరకు మంగపేట పోలీస్ స్టేషన్ లో అప్రైజర్ ప్రశాంత్ పై బ్యాంక్ వరంగల్ రీజినల్ అసిస్టెంట్ మేనేజర్ పేరున ఫిర్యాదు చేశారు. బ్యాంకు రుణాలు మంజూరు చేసే సమయంలో అదనపు బంగారం లెక్కల్లో చూపించి మోసాలకు పాల్పడి ఉంటాడని భావిస్తున్నారు. ఈ వ్యవహారంలో బ్యాంకు సిబ్బంది పాత్రపై విచారణ జరుపుతున్నారు. అప్రైజర్‌తో కుమ్మక్కై మోసాలకు పా?ల్పడితే చర్యలు తీసుకుంటామని తెలిపారు.దీంతో ఎస్సై రవి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. అప్రైజర్ ఏడాదిన్నర కాలంగా నర్సంపేట నుంచి వలస వచ్చి పాలాయిగూడెంలో ఓ ఇల్లు కొనుగోలు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. రాజుపేటలో గోల్డ్ షాప్ నిర్వహిస్తూ చుట్టు ప్రక్కల గ్రామస్తులందరిని మచ్చిక చేసుకొని కొందరి దగ్గరి నుంచి పెద్ద మొత్తంలో అప్పులు కూడా తీసుకున్నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే అప్పుగా తీసుకున్న నగదుతో పాటు బ్యాంక్ బంగారం తో ఆయన పరారు కాగా స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. విషయం కాస్త బయటకు పొక్కడంతో ఖాతాదారుల్లోనూ ఆందోళన వ్యక్తమవుతోంది.

# ఆగని అక్రమ రేషన్ బియ్యం రవాణా

వరంగల్: ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేసే దందా ఆగడం లేదు. పోలీసులు ఎన్ని కేసులు పెట్టిన ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అక్రమార్కులు దొడ్డి దారిన రేషన్ బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నారు. రోజుకో చోట బియ్యం పట్టుబడుతూనే ఉన్నాయి.తాజాగా రామగుండం టాస్క్ ఫోర్స్ పోలీసులు బారీ మొత్తంలో 260 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. సుమారు 8 లక్షల రూపాయల విలువచేసే రేషన్ బియ్యంతోపాటు ఐచర్ డిసిఎం వ్యాన్ ను సీజ్ చేశారు. ఇద్దరిని అరెస్టు చేశారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారు.జగిత్యాల నుంచి మహారాష్ట్ర కు బియ్యాన్ని వ్యాన్ లో తరలిస్తున్న డ్రైవర్ మహుముద్ అలీ అరెస్టు చేశారు. బియ్యం తరలించే అసిఫాబాద్ జిల్లా వాంకిడికి చెందిన షంశీర్ పై కేసు నమోదు చేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలోని మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని టోల్ గేట్ వద్ద టాస్క్ ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఐచర్ వ్యాన్ లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుబడ్డాయని రామగుండం సిపి ఎం.శ్రీనివాస్ తెలిపారు. అనుమానస్పదంగా వెళ్ళున్న వ్యాన్ ను తనికీ చేయగా 150 క్వింటాళ్ళ రేషన్ బియ్యం పట్టుబడ్డాయని చెప్పారు. వ్యాన్ డ్రైవర్ మహుముద్ అలీ ని అదుపులోకి తీసుకుని విచారించగా ఆసిఫాబాద్ జిల్లా వాంకిడికి చెందిన షనీశీర్ జగిత్యాల జిల్లాలో తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి మహారాష్ట్ర కు తరలిస్తున్నాడని తెలిపారు. ప్రస్తుతం డ్రైవర్ ను అరెస్టు చేయగా బియ్యం అక్రమంగా తరలించే షంశీర్ పరారీలో ఉన్నాడు.అదే విధంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం చుట్టుపక్కల గ్రామాల నుంచి దుదని తుఫాన్ సింగ్, చింతల సంపత్ సేకరించి అక్రమంగా తరలించేందుకు నిల్వ చేసిన 110 క్వింటాళ్ల బియ్యాన్ని పోలీసులు గుర్తించారు. దుదాని తుఫాన్ సింగ్ అరెస్టు కాగా చింతల సంపత్ పరారీలో ఉన్నాడని సిపి తెలిపారు.రేషన్ బియ్యంతోపాటు ఎలాంటి అక్రమ దందాలకు పాల్పడే వారిపై పిడి యాక్టుతోపాటు కఠిన చర్యలు చేపడుతామని రామగుండం సిపి శ్రీనివాస్ హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపైనా, అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారి పైన నిఘా పెట్టామని తెలిపారు.అక్రమ దందాలు చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించ బోమన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, నకిలీ పత్తి విత్తనాలు, జీరో వ్యాపారాలు, అక్రమ భూదందాలు భూకబ్జాలు, నకిలీ వ్యాపారాలు, జాబ్ ఫ్రాడింగ్ , ఇసుక, బొగ్గు అక్రమ రవాణా, క్రికెట్ బెట్టింగ్ ,గేమింగ్ ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. వరుస దాడులు నిర్వహించి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ప్రజల సహకారంతో అధునాతన సాంకేతిక పద్ధతుల ద్వారా అక్రమార్కుల కదలికలను గుర్తించడం జరుగుతుంద న్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థకు కేటాయించిన బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# వైద్య, ఆరోగ్య శాఖ అధికారిపై తప్పుడు కేసు నమోదు

**శ్రీధర్ కేసు లో పూర్తి విచారణ చేపట్టి న్యాయం చేయాలి**
**జిల్లా కలెక్టర్ కు వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగుల విజ్ఞప్తి**

జగిత్యాల,: జగిత్యాల జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి పుప్పాల శ్రీధర్ పై పోలీసులు తప్పుడు కేసు పెట్టారని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.గెజిటెడ్ అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బంది జిల్లా కలెక్టర్ షేక్ యాస్మీన్ భాషాను కలిసి 104 వాహన ఉద్యోగి మృతిపై విచారణ జరిపించి డిఎంహెచ్వో కు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది మాట్లాడుతూ 104 ఉద్యోగి గుండె పోటుతో మరణిస్తే దాన్ని కొందరు వక్రీకరించి వైద్యాధికారి మందలించడంతో మృతి చెందడాని నిరాధార, తప్పుడు ఆరోపణలు చేస్తూ ఎస్సీ అట్రాసిటీ కేసు పెట్టడం సమంజసం కాదన్నారు.ఈ విషయంలో పూర్తిగా విచారణ జరిపించి పుప్పాల శ్రీధర్ కు న్యాయం చేయాలని వారు కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.శ్రీధర్ సలహాలు, సూచనల మేరకు జిల్లాలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలందిస్తూ రాష్ట్రంలోనే జగిత్యాల జిల్లాకు పేరు వచ్చిందని పేర్కొంటూ ఉద్యోగి మృతికి వైద్యాధికారికి ఎలాంటి సంబంధం లేదని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

# ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యూయేషన్ తప్పులపై విచారణ జరిపించాలి

**తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి**
**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్**

జగిత్యాల, :ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యంతో ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని దీనిపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల కార్యాలయంలో అక్రమ్ విలేకరులతో మాట్లాడుతూ మెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్ కి గురయ్యారని తెలిపారు. రివాల్యుయేషన్, రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయని అన్నారు. ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేశన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకమని అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ లో తప్పులు దొర్లడం విద్యార్థుల భవిష్యత్తుకి నష్టం చేకూర్చుందని పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్, రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదని వారు చాలావరకు దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు. తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని అక్రమ్ మాలిక్ హెచ్చరించారు.

# బీర్లపై రాజకీయం....



హైదరాబాద్, మే 29: మంత్రి జూపల్లి కృష్ణారావుపై బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్ విమర్శలు ఎక్కుపెట్టారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణలో కాంగ్రెస్ తీసుకురాబోతున్న కొత్త మద్యం పాలసీ పై విమర్శలు ఎక్కుపెట్టారు. ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న ఒక పత్రికపై వంద కోట్ల పరువు నష్టం దావా వేస్తామని జూపల్లి అన్నారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్‌ల మద్యంకు అవకాశం ఇవ్వలేదని మంత్రి జూపల్లి చెప్పారు. కానీ సోం డిస్టిలరీస్ కంపెనీ తెలంగాణలో కొత్త బీర్లు తీసుకువస్తోంది. దీనిని బట్టి మంత్రి జూపల్లి చెప్పినవన్నీ అబద్ధాలని తేలిపోయింది' అని విమర్శించారు.సోమ్ డిస్టిలరీస్‌లో కాంగ్రెస్ జాతీయ నేత దిగ్విజయ్ సింగ్ అవినీతికి పాల్పడ్డారని కేసు నడిచింది. 2013-14లో మరో రూ.25 లక్షలు, 2019లో సోమ్ డిస్టిలరీస్ కాంగ్రెస్ పార్టీకి రూ.1.31 కోట్లు విరాళాలు ఇచ్చింది. సోమ్ డిస్టిలరీస్ కార్యక్రమానికి దిగ్విజయ్ సింగ్ వెళ్లి డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో తెలంగాణలో అక్రమ మద్యానికి అడ్డుకట్ట వేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అక్రమ మద్యానికి తలుపులు తెరిచారు. మధ్యప్రదేశ్‌లో సోమ్ డిస్టిలరీస్ సంస్థను సీజ్ చేశారు. పలుసార్లు ఆ డిస్టిలరీస్‌పై అధికారులు దాడులు జరిగాయి. కానీ సాక్షాత్తు ఆబ్కారీ మంత్రి జూపల్లి కృష్ణారావు అబద్ధాలు చెప్తున్నారు' అని మన్నె మండిపడ్డారు'సోమ్ డిస్టిలరీస్ తెలంగాణకు వస్తున్న విషయం జూపల్లికి తెలుసా? తెలియదా? తెలంగాణలో బీర్లు అమ్మడానికి సోమ్ కంపెనీకి సీఎం రేవంత్ రెడ్డి ఏ ప్రాతిపదికన అనుమతులు ఇచ్చారు? గతంలో సోమ్ డిస్టిలరీస్ కంపెనీ కారణంగా మధ్యప్రదేశ్‌లో 65 మంది చనిపోయారు. తాజాగా తెలంగాణ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవాలి. లేకపోతే తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదు.' అని మన్నె క్రిషాంక్ ధ్వజమెత్తారు.తెలంగాణలోకి కొత్త బీర్లు అందుబాటులోకి రాబోతున్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ మేరకు కొత్త బ్రాండ్ బీర్లు ఇవేనంటూ ఫొటో నెట్టింట తెగ హల్ చల్ చేస్తోంది. తెలంగాణలో తమ బ్రాండ్ బీర్ సరఫరా చేసుకునేందుకు సోమ్ డిస్టిలరీస్ అనుమతి పొందినట్లు ప్రచారం సాగుతోంది. పవర్ 1000, హంటర్, బ్లాక్ ఫోర్ట్, వుడ్ పీకర్ వంటి పేర్లతో కొత్త బీర్లు షాపుల్లోకి అందుబాటులోకి రానున్నట్లు ఓ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ప్రస్తుతం వైన్ షాపుల్లో కింగ్ ఫిషర్, ఆర్సీ, 5000 వంటి బీర్లు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో కొత్త బీర్లు అంటూ జరుగుతున్న ప్రచారంపై ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. రాష్ట్రంలో కొత్త బ్రాండ్ల కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని, వాటిని తాను పరిశీలించలేదని తేల్చి చెప్పారు. గత ప్రభుత్వం అనేక శాఖల్లో బిల్లులు పెండింగ్‌లో పెట్టిందని, పెండింగ్ బిల్లులు ఉన్న కంపెనీలు ఎక్కువగా బీరు సరఫరా చేయలేకపోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా మద్యం కృత్రిమ కొరత లేదని మంత్రి స్పష్టం చేశారు. తెలంగాణలో రూ. 5000 కోట్ల లిక్కర్ స్కాం జరిగినట్లు ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. గత రెండు, మూడు నెలలుగా బీర్లు దొరకకపోవడం వెనుక భారీ కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్నాయి. కమిషన్ బట్టి తెలంగాణలో కొత్త బ్రాండ్లకు గేట్లు తెరిచే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఎన్నికల ఫలితాల తర్వాత కొన్ని ప్రముఖ బ్రాండ్లు కనుమరుగై కొత్త బ్రాండ్లు వచ్చే అవకాశ ఉందని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తు?న్నారు. రాష్ట్రంలో మద్యం కొరత సృష్టించి కొత్త బ్రాండ్లను పరిచయం చేసేందుకు కుట్ర చేస్తోందని మండిపడుతున్నారు. అయితే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న బీర్ బ్రాండ్లపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# కంబోడియాలో తెలంగాణ యువకుడికి చిత్రహింసలు



## - కరెంట్ షాక్లు, ఇంజెక్షన్లు

మహబూబ్ నగర్ మే 29 :ఉపాధి కోసం కొందరు నిరుద్యోగులు వేరే దేశాలకు వెళ్తుంటారు. అధిక వేతనమంటూ ఏజెంట్లు చెప్పిన మాయమాటలు నమ్మి కొన్నిసార్లు మోసపోతుంటారు. రాష్ట్రానికి చెందిన పలువురు కంబోడియా దేశంలో ఇలాగే మోసపోయారు. గత కొంతకాలంగా ఈ తంతు సాగుతున్నా, ఇటీవల ఈ వ్యవహారం తెరపైకి రావడంతో అక్కడ బాధలు అనుభవిస్తున్న వారు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నాయి. తాజాగా మహబూబాబాద్కు చెందిన ఓ యువకుడు కంబోడియా దేశంలో పెడుతున్న చిత్రహింసలకు సంబంధించి ఒక వీడియోను విడుదల చేశాడు. ఇప్పుడు ఆ వీడియో వైరల్గా మారింది. బాధితుడి సోదరుడు తెలిపిన వివరాల ప్రకారం, మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన ప్రకాశ్ అనే యువకుడు కంబోడియా దేశంలో తనను చిత్రహింసలకు గురి చేస్తున్నారంటూ కుటుంబసభ్యులకు ఓ వీడియో పంపించాడు. ఆ వీడియో చూసిన కుటుంబసభ్యులు చలించి పోయారు. ప్రభుత్వమే తమ కుమారుడిని కాపాడాలని విజ్ఞప్తి చేస్తోంది. ఆస్ట్రేలియా అని చెప్పి కంబోడియాకు : ప్రకాశ్ బతుకుదెరువు కోసం కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ వెళ్లాడు. అక్కడ కొంతకాలం ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేశాడు. ఈ సమయంలోనే ఓ ఏజెన్సీ ద్వారా ఆస్ట్రేలియాలో ఉద్యోగాలు ఉన్నాయనే సమాచారం తెలుసుకున్నాడు. ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు చెప్పగా, తమకు అంత స్తోమత లేదని చెప్పారు. వారు వద్దని చెప్పినా వినకుండా ఆస్ట్రేలియాకు బయలుదేరాడు. ఆ ఏజెన్సీ వారు మాత్రం అతడిని ఆస్ట్రేలియా తీసుకెళ్లకుండా కంబోడియాలో వదిలేశారు. అక్కడ వారు విద్యుత్ షాక్, ఇంజెక్షన్లు ఇవ్వడం వంటి చిత్రహింసలు పెడుతున్నారని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. అక్కడ నరకయాతన అనుభవిస్తున్నానని, వాళ్లు చెప్పిన పని చేయకపోతే కరెంట్ షాక్ ఇస్తున్నారని, ఆ బాధలు తట్టుకోలేక పోతున్నానంటూ బాధితుడు తన తమ్ముడికి వివరించాడు. అలాగే తనతో పాటు ఇంకా కొంతమంది పురుషులు, మహిళలు కూడా ఉన్నారని, ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి ఉందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇక బతుకు మీద నమ్మకం లేదని రోదిస్తూ వీడియో పంపించాడని బాధితుడి తమ్ముడు వాపోయాడు. వెంటనే తన అన్నను కాంబోడియా నుంచి తీసుకురావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

# నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై దాడులు

కరీంనగర్: ఎలాంటి అనుమతులు లేకుండా మోసాలకు పాల్పడుతున్న నకిలీ గల్ఫ్ ఏజెంట్లపై డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్, రుద్రంగి మండలం కేంద్రానికి చెందిన బొండు అంజయ్య, గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరుగంటి రాములు నకిలీ ఏజంట్లుగా గుర్తించారు. ముగ్గురిపై కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు. విదేశాల్లో ఉద్యోగాల పేరుతో నకిలీ వీసాలు ఇచ్చి మోసానికి పాల్పడుతున్నారని తెలిపారు.ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారికి నకిలీ విసాలు అంటగట్టి అందినకాడికి దోచుకుని మోసానికి పాల్పడే వారు చాలా మంది ఉన్నారని ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 19 మందిని గుర్తించి కేసులు నమోదు చేశామని ఎస్పీ అఖిల్ మహజన్ తెలిపారు.నకిలీ గల్ఫ్ ఎజెంట్స్ విజిట్ వీసాల పై జిల్లాలో ఉన్న నిరుద్యోగులని టార్గెట్ చేసి వారి నుండి అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని మాయ మాటలు చెప్పి గల్ఫ్ దేశాలకి పంపిస్తారని చెప్పారు. అక్కడికి వెళ్ళిన తరువాత కంపెనీ వీసా కాదని తెలిసి దేశం కానీ దేశంలో ఎం చేయాలో తెలియక అష్ట కష్టాలు పడి స్వదేశానికి తిరుగు ప్రయాణం అవడం లేదా అక్కడే ఏదో చిన్న చితక కూలి పని చేసుకోవడం వంటివి జరుగుతునాయని తెలిపారు.ఎవరైతే ఏజెన్సీల లేదా ఏజెంట్ల చేతిలో మోసపోయారో వారు నేరుగా పోలిసులకు పిర్యాదు చేస్తే ఆ పిర్యాదు పై తగిన రీతిలో విచారణ జరిపి నేరం రుజువు అయితే సదరు ఏజెంట్ పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గత సంవత్సరం 43 కేసులు నమోదు కాగ, ఈ సంవత్సరం ఇప్పటి వరకు 19 కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.గల్ఫ్ దేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నకిలీ వీసాలు ఇచ్చి మోసం చేసే వారి ఏజెన్సీ రద్దు కు సిఫారసు చేయడం తో పాటు వారిపై ఖఆ యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్ళాలనుకునే వారు లైసెన్స్ కలిగి ఉన్న ఏజెంట్లను మాత్రమే ఆశ్రయించాలని కోరారు.నకిలీ ఏజంట్ల మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. గల్ఫ్ దేశాలకు వెళ్లే వారు లైసెన్స్ గల ఏజెంట్ల వివరాలు తెలుసుకోడానికి పోలీస్ శాఖ వారిని సంప్రదించవచ్చని సూచించారు. జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోయిన వారు.. విదేశాలకు పంపిస్తానని డబ్బులు తీసుకొని , పాస్ ఫోర్ట్ తీసుకుని పంపకుండా మోసం చేసిన , నకిలీ గల్ఫ్ ఏజెంట్ల కి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు అందించాలని కోరారు.జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలు, చట్టవ్యతిరేకమైన చర్యల నివారణ కోసం ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడలో పలు లాడ్జిలు, హోటల్స్ పై పోలీసులు దాడులు నిర్వహించారు. లాడ్జిలలో బసకోసం వచ్చే వారి ఆధార్ కార్డులు, ఇతర ఐడెంటిటీ కార్డులు పరిశీలించారు.లాడ్జిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవలని లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని లాడ్జీల నిర్వాహకులను హెచ్చరించారు. ఎవరైన కొత్తవారు, అనుమానిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమచారం ఇవ్వాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా లాడ్జీలు, హోటల్స్ నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ హెచ్చరించారు.తనిఖీల్లో తంగళ్ళలపల్లి మండల కేంద్రంలో చందా అరుణ, చందా నందిత ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తేలడంతో వారిపై కేసు నమోదు చేసి విటుడు రాహుల్ యాదవ్ అను అరెస్టు చేసినట్లు ఎస్పీ ప్రకటించారు. వ్యభిచారం నిర్వహిస్తే కఠిన కేసులు పెడతామని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని అలాంటి వారి పై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నిర్మాణంలో ఉన్న కేంద్రీయ విద్యాలయ భవనాన్ని పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట: ఎన్సాసన్ పల్లిలో నిర్మాణంలో వున్నకేంద్రీయవిద్యాలయ భవనానని కలెక్టర్ మను చౌదరీ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యా సంవత్సరం ప్రారంభం కావడానికి తక్కువ సమయం ఉన్నందున భవన నిర్మాణంలో పూర్తి చేయాల్సిన విద్యుదీకరణ, ప్లంబింగ్, పెయింటింగ్ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. విద్యాలయం ఆవరణ చుట్టూరు ఆటస్థలం కోసం కేటాయించిన స్థలాన్ని చదును చేసి విద్యార్థులు ఆడుకోవడానికి సిద్ధం చేయాలని అన్నారు. పాఠశాలల్లో ఉన్న బావిని పూడ్చడానికి, మెయిన్ గేట్ వద్ద విద్యుత్ వైర్లు తలగకుండా ఎత్తు స్తంభాన్ని ఏర్పాటు చేయడానికి, విద్యాలయానికి మరియు విద్యాలయ క్వార్టర్స్ మధ్య నుండి వెళ్లే రహదారికి ప్రత్యామ్నాయంగా 250 మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ రాజేశ్వరిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ డిఈ మహేష్, సిద్ధిపేట అర్బన్ తహసిల్దార్, విద్యాలయం నిర్మాణ ఎగ్జిక్యూటివ్ నేషనల్ ప్రాజెక్ట్ కన్స్ట్రక్షన్స్ కంపెనీ లిమిటెడ్ ఏఈ గంగాధర్, పంచాయతీరాజ్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ వరి ధాన్యానికి 2680 వ్యవసాయం గానికి ఈ సారి ఖరీఫ్ పంటల సీజన్ మరింతగా కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి.

**వ్యవసా య మార్కెట్ ఇంటలిజెన్స్ నివేదిక ప్రకారం పంటల ధరలు భారీగా పెరిగి అన్నదాతలకు లాభాలు పం డించబోతున్నాయి..**

హైదరాబాద్ : వరి ధాన్యానికి ఏ గ్రేడ్ రకం క్వింటాలకు 2680, పత్తికి క్వింటాలు కు 7200 వరకు ధరలు లభించే అవకాశాలు ఉన్నాయి. రాష్ట్రంలో సాగులోకి వచ్చే పంటల విస్తీర్ణంలో ఈ రెండు పంటలే 80శాతంపైగా సాగులోకి రానున్నాయి. వాణిజ్యపంటల్లో మిరపకు 16500 వరకూ ధరలు లభించే అవకాశాలు ఉన్నట్టు అంచనా వేశారు. మొక్కజొన్నకు కూడా 2350 వరకూ ధరలు లభించే అవకాశాలు ఉన్నాయి. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్ధిక శాస్త్రవిభాగం రాష్ట్రంలో పండించే పంటలపైన ప్ర తిఏటా ముందస్తు పంటల ధరల అంచనాల ని వేదికలను రూపొందిస్తుంది.రాష్ట్రంలోని ముఖ్యమైన మార్కెట్లలో గత ఆరునుంచి 22 సంవత్సరాల కు సంబంధించిన వివిధ రకాల పంటలకు ల భించిన ధరలను విశ్లేషించి అంచానాలు రూపొంది స్తూ వస్తోంది. పంటరకం, నాణ్యత, ,అంతర్జాతీ య మార్కెట్ల ధరలు , ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా అంచనాల ధరల్లో మార్పులు కూడా ఒక్కోసారి ఈ అంచనా ధరలను ప్ర భావితం చేస్తుంటాయని తెలిపింది. విశ్వవిద్యాలయంలోని వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ ఆర్థిక సహాయంతో ప్రతిఏటా పంటల ముందస్తు మార్కెట్ ధరల నివేదికలను విడుదల



చేస్తుంది. కేంద్రం 2024-25 సంవత్సర కాలానికి సంభంధించి ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసే వివిధ రకాల పంటలకు ముందస్తు ధరలు ఆయా పంటల కోతల సమయంలో ఏవిధంగా ఉంటుందో అంచాన వేసింది.ఈ ముందస్తు ధరలను అంచనా వేసేందుకు రాష్ట్రంలోని మార్కెట్ సర్వేలను అనుసరించింది. పంటల ముందస్తు ధరల అంచనా నివేదికను విడుదల చేసింది.సూర్యాపేట మార్కెట్‌లో క్వింటాలు 2203- 2350 కి అంచనా వేసింది. అదే ఏ గ్రేడ్ వరి ధాన్యానికి జమ్మికుంట మార్కెట్‌లో 2290-2680 గా అంచనా వేసింది. మొక్క జొన్న అక్టోబర్‌నవంబర్ మధ్యకాలంలో బాదేపల్లి మార్కెట్‌లో 2150-2350 గా అంచనావేసింది. జొన్న పంట ధర సెప్టెంబర్‌అక్టోబర్ మధ్య కాలంలో మహబూబ్ నగర్ మార్కెట్‌లో 2200-2500 రూపాయలుగా అంచనా వేసింది. సజ్జపంటకు నిజామాబాద్ మార్కెట్‌లో 1990-2270 గా అంచనా వేసింది. రాగి పంటకు మహబూబ్‌నగర్ మార్కెట్‌లో 2710-3120గా అంచనా వేసింది. పెసరకు సూర్యాపేట మార్కెట్‌లో 7200-7500 గా అంచనా వేసింది. కందికి జనవరి, ఫిబ్రవరి నెలల మధ్య తాండూర్ మార్కెట్‌లో 9500- 9800 గా అంచనా వేసింది.ఇదే మార్కెట్‌లో మినుముకు 7090-7580 గా అంచనా వేసింది. వేరుశనగకు గద్వాల మార్కెట్‌లో 6500-6800 గా అంచనావేసింది. సోయాచిక్కుడుకు నిజామబాద్ మార్కెట్‌లో 4700-5000 గా అంచనా వేసింది. పొద్దుతిరుగుడు పంటకు సిద్దిపేట మార్కెట్‌లో 3800-4000 రూపాయలుగా అంచనావేసింది. ఆముదం పంటకు గద్వాల మార్కెట్‌లో 5300-5600 గా అంచనా వేసింది. పత్తికి వరంగల్ మార్కెట్‌లో నవంబర్ నుంచి 6600-7200 గా అంచనా వేసింది. మిరపకు 14500-16500 గా అంచనా వేసింది. పసుపు పంటకు నిజామాబాద్ మార్కెట్‌లో ఫిబ్రవరి నుంచి 10500-11000 గా అంచనా వేసింది. కూరగాయల ధరల్లోనూ పెరుగదల,రాష్ట్రంలో కూరగాయ ధరల్లో కూడ ఈసారి పెరుగుల ఉంటుందని వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్సీ కేంద్రం ప్రిన్సిపల్ ఇన్విస్టిగేటర్ డా.ఆర్ విజయ కుమారి వెల్లడించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనిబోయినపల్లి మార్కెట్‌లో ఆగస్ట్ నుంచి టామాటా పంటకు క్వింటాలు 1400 నుంచి 1600 వరకు ధర లభించే అవకాశం ఉంది. అదే విధంగా వంకాయ పంటకు 1440 నుంచి 1630, బెండ కాయ పంటకు 1650 నుంచి 2050 వరకూ ధరలభించే అవకాశాలు ఉన్నాయి. బత్తాయికి మార్చి నుండి గడ్డి అన్నారం మార్కెట్‌లో క్వింటాలుకు 3500 నుంచి 3800, జామ పంటకు నవంబర్ నంచి 2250 నుంచి 2550 వరకు ధరలు లభించే అవకాశాలు ఉన్నట్టు కేంద్రం నివేదికలలో వెల్లడించింది.

# మిజోరాంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు


## - రాతి క్వారీ కుప్పకూలి 10 మంది మరణించారు

మిజోరాం : మిజోరాంలో భారీ వర్షాలు కురుస్తున్నయి. ఎడతెరిపి లేకుండా వడుతున్న వానలకు ఐజ్వాల్ శివార్లలో ఓ రాతి క్వారీ కుప్పకూలి 10 మంది మరణించారు. మరికొంత మంది శిథిలాల క్రింద చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది. వెంటనే పోలీసులతోపాటు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనాస్థలం లో సహాయక చర్యలు చేపట్టారు.ఐజ్వాల్ పట్టణం దక్షిణ శివార్లలోని మెల్తుమ్, హ్లిమెన్ మధ్య ప్రాంతంలో మంగళవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో పలువురు తప్పిపోయినట్లు పోలీసులు తెలిపారు. వర్షం కురుస్తుండడంతో సహాయక చర్యలు నెమ్మదిగా కొనసాగుతు న్నాయి. ఈ ఘటనలో ప్రాణనష్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో రెమాల్ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. తుపాను హెచ్చరికల దృష్ట్యా.. రాష్ట్రంలోని దక్షిణ జిల్లాలకు రెడ్ అలర్ట్, ఉత్తర జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది వాతావరణ శాఖ. హంథర్ వద్ద జాతీయ రహదారి 6పై కొండచరియలు విరిగిపడటంతో ఐజ్వాల్ నుంచి ఇతర ప్రాంతాలకు రవాణమార్గాని అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. ఇక, నదుల నీటి మట్టాలు కూడా పెరుగుతున్నాయని.. నదీతీర ప్రాంతాల్లో నివసించే చాలా మంది ప్రజలను ఖాళీ చేయించినట్లు మిజోరాం డిజిపి వెల్లడించారు.

# మండలి ఎన్నికలు... ఎడ్జ్ ఎవరికంటే...!

వరంగల్: తెలంగాణలో ఖమ్మం నల్గొండ వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో సోమవారం(మే 27న) పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రశాంతం గా ముగిసింది. ఉప ఎన్నికల్లో మొత్తం 49 మంది పోటీ పడ్డారు. కాంగ్రెస్ తరఫున చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న, బీజేపీ తరఫున ప్రేమేందర్, బీఆర్ఎస్ తరఫున రాకేశ్‌రెడ్డి మధ్యే ప్రధాన పోటీ ఉంది.ఎన్నికల్లో మూడు ఉమ్మడి జిల్లాల పరిధిలో 4,63,839 మంది పట్టభద్రులు ఓటుహక్కు కలిగి ఉన్నారు. సాయంత్రం 4 గంటలకు పోలింగ్ ముగిసింది. పోలింగ్ ముగిసే సమయానికి 537 శాతం ఓటింగ్ నమోదైంది. క్యూలో కొంతమంది ఉన్నారు. ఎన్నికల సంఘం అధికారికంగా పోలింగ్ శాతం ప్రకటించాల్సి ఉంది.ఓటు పద్ధతి అయినందున ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఈవీఎంలను వినియోగించే అవకాశం లేదు. బ్యాలెట్ పద్ధతిలో పోలింగ్ జరిగింది. ఓటర్లు పోలింగ్ కేంద్రంలో అధికారి ఇచ్చిన వైలెట్ రంగు పెన్నుతో ప్రాధాన్యతను టిక్ చేశారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎడమచేతి చూపుడు వేలిపై సిరా చుక్క పెట్టినందు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎడమ చేయి మధ్య వేలికి ఇంకు పెట్టారు. ఇక ఈ ఎన్నికల్లో నోటాకు ఓటు వేసే అవకాశం లేదు.ఉప ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరుగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మద్యం దుకాణాలు మైసివేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. సాయంత్రం 4 గంటల వరకు క్యూలో ఉన్నవారందరికీ ఓటువేసే అవకాశం కల్పించారు. జూన్ 5న పట్టభద్రులు కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపడతారు.ఈ పట్టభద్రుల స్థానానికి 2021, మార్చిలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజయం సాధించారు. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఉప ఎన్నికల అనివార్యమైంది.ఇక ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎడ్జ్ ఎవరికన్న చర్చ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతోంది.

# ఛాంపియన్స్ మళ్లీ కలుద్దాం.. షారుఖ్ ఖాన్ ట్వీట్



కోల్కతా ప్లేయర్లు, కోచింగ్ స్టాఫ్పై ఆ టీమ్ ఓనర్ షారుఖ్ ఖాన్ ప్రశంసలు కురింపించారు. 'మా ఛాంపియన్లు అద్భుతంగా ఆడారు. సమష్టి కృషితో విజేతగా నిలిచారు.

ఈ ప్రయాణంలో గంభీర్ మార్గదర్శకత్వం మరువలేనిది. కోచింగ్ సభ్యులు అంకిత భావంతో పనిచేశారు. శ్రేయస్ అయ్యర్ నాయకత్వంలో ప్లేయర్లందరూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రతి కోల్కతా నైట్ రైడర్స్ అభిమానికి కృతజ్ఞతలు. 2025లో మళ్లీ కలుద్దాం' అంటూ షారుఖ్ ట్వీట్ చేశారు.

కాగా, ఐపీఎల్ 17వ సీజన్లో కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) ఛాంపియన్గా నిలిచింది. చెన్నై వేదికగా సన్ రైజర్స్ (ఎస్ఆర్హెచ్)తో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచులో కేకేఆర్ 8 వికెట్ల తేడాతో గెలిచింది. హైదరాబాద్ నిర్దేశించిన 114 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కోల్కతా కేవలం 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 10.3 ఓవర్లలోనే ఛేదించింది. దీంతో కోల్కతా దాదాపు దశాబ్దం తర్వాత మరోసారి ట్రోఫీని ముద్దాడింది.

# బేస్‌బాల్ అడ్డాలో క్రికెట్ ఫీవర్

**యూఎస్ఎలో క్రికెట్‌కు ఆదరణ దక్కేనా?.. ఆశలపల్లకిలో ఐసీసీ**

**వేదికలు: ఫ్లోరిడా, టెక్సాస్, న్యూయార్క్**

అమెరికాలో జరిగే మ్యాచ్‌లు: 16 (టోర్నీలో అత్యంత క్రేజ్ ఉన్న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కూడా ఇక్కడే జరుగనుంది)

భారత్‌లో క్రికెట్ అంటే ఓ మతం. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని నెలకొల్పిన బ్రిటన్ ఏలిన కామన్వెల్త్ దేశాల్లోని క్రికెట్ ఆడే దేశాల్లో ఈ ఆటకు మంచి ఆదరణే ఉంది. ఇక్కడ ఏ టోర్నీలు జరిగినా ఫుల్ క్రేజ్ ఉంటుంది. కానీ మరో నాలుగు రోజుల్లో మొదలుకాబోయే ఐసీసీ టీ20 వరల్డ్ కప్-2024కు ఓ ప్రత్యేకత ఉంది. క్రికెట్ అంటే అమితాభిమానం ఉన్న వెస్టిండీస్‌తో పాటు ఈ ఆటతో సంబంధమే లేని అమెరికా సంయుక్త రాష్ట్రాల (యూఎస్ఏ) వేదికగా 9వ పొట్టి ప్రపంచకప్ పోరు జరుగనుంది. బేస్‌బాల్, బాస్కెట్‌బాల్ అంటే పడి చచ్చే అమెరికన్లు%ొ% క్రికెట్‌ను ఏ మేరకు ఆదరించగలరు?

ప్రపంచాన్ని కనుసైగతో శాసిస్తున్న అమెరికాలో టీ20 వరల్డ్ కప్‌నకు జూన్ 2న తెరలేవనుంది. ఇప్పుడిప్పుడే యూఎస్ఎలో క్రికెట్ వ్యాప్తికి విశ్వప్రయత్నాలు చేస్తున్న అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ).. మెగా టోర్నీతో అగ్రరాజ్యంలో ఈ ఆటను మరింత ముందుకు తీసుకెళ్లే వ్యూహంతో సిద్ధమౌతోంది. అదీగాక 128 ఏండ్ల తర్వాత లాస్ఏంజెల్స్ ఒలింపిక్స్ (2028)లో ఈ ఆటను తిరిగి విశ్వక్రీడల్లో ప్రవేశపెట్టేందుకూ పొట్టి పోరును విజయవంతంగా నిర్వహించడం ఐసీసీకి అత్యావశ్యకం. కానీ బేస్‌బాల్, నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ (ఎన్ఎఫ్ఎల్), నేషనల్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ (ఎన్‌బీఏ) వంటి టోర్నీలు ఉంటే ప్రపంచంతో తమకేమీ పట్టనట్టు వ్యవహరించే యూఎస్ఎలో క్రికెట్‌ను ఎలా ఆదరిస్తారనేదే అసలు ప్రశ్న. గుండ్రటి బ్యాట్‌తో బేస్‌బాల్‌ను చూసిన అమెరికన్లు.. ఫ్లాట్ బ్యాట్‌తో ఆడే క్రికెట్‌ను అదే ఉత్సాహంతో చూడగలుగుతారా? ఈ ఆటలో 'పిచర్', 'సెకండ్ బేస్', 'షార్ట్ స్టాప్' వంటి ఫీల్డ్ పొజిషన్లను ఏండ్లుగా చూస్తున్న వారికి క్రికెట్‌లోని 'షార్ట్ థర్డ్ మెన్', 'ఫైన్ లెగ్', 'డీప్ మిడ్ వికెట్' అంటే అర్థమవుతుందా..?



అమెరికాలో క్రికెట్‌ను సుమారు 3 కోట్ల మంది అభిమానులు వీక్షిస్తున్నారని, తాజా టోర్నీతో ఆ సంఖ్య రెట్టింపు అవుతుందని ఐసీసీ ఆశలు పెట్టుకుంది. ప్రపంచకప్ కంటే ముందే గతేడాది ఇక్కడే నిర్వహించిన మేజర్ లీగ్ క్రికెట్ (ఎంఎల్‌సీ) టోర్నీ విజయవంతమవడం ఐసీసీ పట్టుదలను మరింత పెంచింది. టీ20 వరల్డ్‌కప్ బ్రాండ్ అంబాసిడర్‌గా జమైకన్ చిరుత ఉసేన్ బోల్ట్‌ను నియమించడం, అమెరికాలో హుటాహుటిన స్టేడియాల నిర్మాణం, క్రికెట్‌కు ప్రాచుర్యం కల్పించడం వంటి పనులతో ఐసీసీ చేయగలిగినంత చేస్తోంది.

వాస్తవానికి అమెరికాలో అభిమానులకు క్రికెట్ కొత్త అయినా ఆ దేశానికి మాత్రం కాదు. 18వ దశకం (బ్రిటన్ పాలనలో)లోనే అమెరికా క్రికెట్ ఆడింది. ఆ దేశ మొదటి అధ్యక్షుడు జార్జ్ వాషింగ్టన్ క్రికెట్‌కు వీరాభిమాని. 1844లోనే అమెరికాలో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ (కెనడా వర్సెస్ సెయింట్ జార్జి క్రికెట్ క్లబ్) జరిగింది. అయితే బ్రిటన్, ఆస్ట్రేలియాలో క్రికెట్ వ్యాప్తితో ఆ దేశాలు ఆ ఆటమీద గుత్తాధిపత్యాన్ని సాధించిన నేపథ్యంలో అమెరికా ఈ ఆట నుంచి పక్కకు తప్పుకుని 1860 దశకం తర్వత బేస్‌బాల్ వైపునకు మళ్లింది. అమెరికాలో క్రికెట్ వ్యాప్తి చేయడానికి టీ20 ప్రపంచకప్ ఏ మేరకు ఉపయోగపడ్డా కిందిస్థాయి నుంచి ప్రోత్సహించాలని విశ్లేషకుల వాదన. మరి ఐసీసీ ఉత్సాహం ఆదిలోనే ఆవిరికావొద్దన్నా, లాస్ ఏంజెల్స్ కలలు చెదిరిపోవొద్దన్నా టీ20 ప్రపంచకప్ సూపర్ సక్సెస్ అవడం ఐసీసీకి అత్యంత కీలకం.

# టీ20 వరల్డ్ కప్‌కు కొత్త జెర్సీతో బరిలోకి టీమిండియా..!

జూన్ 2 నుంచి టీ20 ప్రపంచకప్ మొదలవబోతున్నది. ఈ మెగా టోర్నీకి తొలిసారిగా వెస్టిండిస్‌తో కలిసి అమెరికా అతిథ్యం ఇవ్వబోతున్నది. ఈ మెగా టోర్నీ కోసం టీమిండియా ఇప్పటికే అమెరికాకు చేరుకున్నది. పొట్టి వరల్డ్ కప్‌లో టీమిండియా కొత్త జెర్సీలతో బరిలోకి దిగబోతున్నది. కొత్త జెర్సీల్లో ఆటగాళ్లు మెరిసిపోయారు. ఈ మేరకు కొత్త జెర్సీలకు సంబంధించిన ఫొటోషూట్‌ని ఐసీసీ విడుదల చేసింది. కెప్టెన్ రోహిత్ శర్మ, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్ కొత్త జెర్సీలతో ఫొటోలకు ఫోజులిచ్చారు. సోషల్ మీడియాలో ఈ ఫొటోలు వైరల్‌గా మారాయి. జెర్సీలో భుజాలు, చేతులపై కాషాయ రంగు, వాటిపై తెల్లని చారలు, మిగతా అంతా బ్లూ కలర్‌లోనే ఉన్నది. టీమిండియా ఆటగాళ్లు 2019 వరల్డ్ కప్ సమయంలోనూ దాదాపు ఇదే తరహాలో ఉన్న జెర్సీలతో బరిలోకి దిగారు. ఇదిలా ఉండగా.. ఇటీవల ఐసీసీ ఈవెంట్లలో టీమిండియా వేర్వేరు జెర్సీలు ధరిస్తూ



వస్తోంది. ఈసారైనా కొత్త జెర్సీ లక్ తెస్తుందేమో చూడాలి. 2011 తర్వాత టీమిండియా ఏ ఐసీసీ ఈవెంట్‌లో నెగ్గలేదు. ఇదిలా ఉండగా.. టీ20 వరల్డ్ కప్‌లో టీమిండియా తొలి మ్యాచ్‌ను జూన్ 5న ఐర్లాండ్‌తో తలపడనున్నది. జూన్ 9న చిరకాల ప్రత్యర్థి పాక్‌తో తలపడనున్నది.

# తక్కువ అంచనా వేయొద్దు

**టి20 ప్రపంచకప్‌లో భారత్ అత్యంత బలమైన జట్టు**

**ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మోర్గాన్**

లండన్: టీమిండియా ప్రస్తుతం దుర్భేధ్యఫామ్‌లో ఉందని, ఈసారి టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌కు చేరడం ఖాయమని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఇయాన్ మోర్గాన్ అభిప్రాయపడ్డాడు. ఈ మెగా టోర్నీలో పాల్గొనే అన్ని జట్లలోకెల్లా టీమిండియానే బలంగా ఉందని, రోహిత్ శర్మ నాయకత్వంలో భారత్‌ను తక్కువగా అంచనా వేస్తే ఓటమి తప్పదని ప్రత్యర్థి జట్లను మోర్గాన్ హెచ్చరించాడు. "ఇప్పుడున్న అన్ని టీముల్లోనూ గాయాల బెడద ఉందని, కానీ, భారత జట్టు లోతైన బ్యాటింగ్, బౌలింగ్ విభాగాలతో ఆధిపత్యం ప్రదర్శించేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పుడున్న జట్లను పోల్చి చెబుతున్నా. ఈ టోర్నీలో నా ఫేవరెట్ జట్టు భారత్. పేపర్ మీద నాణ్యమైన క్రికెటర్ల పేర్లను చూస్తున్నాం. మైదానంలోనూ అనుకున్న విధంగా ప్రణాళికలను అమలు చేస్తే వారిని అడ్డుకోవడం చాలా కష్టం. ఎవరినైనా ఓడించగల సత్తా ఉంది. 2007లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచింది. అప్పటి నుంచి ఒక్కసారి కూడా మళ్లీ విజేత కాలేకపోయింది. ఇది కూడా ఆ జట్టు ఆటతీరుపై ప్రభావం చూపుతుంది. ఈసారి మరింత దూకుడు ప్రదర్శిస్తుందని చెప్పగలను" అని మోర్గాన్ వెల్లడించాడు. జూన్ 2 నుంచి అమెరికా, వెస్టిండీస్ వేదికలుగా టి20 ప్రపంచ కప్ సంగ్రామం మొదలు కానుంది. ఈసారి 20జట్లు కప్ కోసం తలపడనున్నాయి. జూన్ 5న ఐర్లాండ్‌తో టీమిండియా తొలి మ్యాచ్ ఆడనుంది. టీమిండియా గ్రూప్-ఏలో ఉండగా.. ఇదే గ్రూప్‌లో భారత్‌తో పాటు పాకిస్థాన్, ఐర్లాండ్, కెనడా, అమెరికా జట్లు ఉన్నాయి. రోహిత్ శర్మ సారథ్యంలోని భారత జట్టు తన తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్‌తో జూన్ 5వ తారీఖున ఆడనుంది. ఆ తర్వాత 9న దాయాది పాకిస్థాన్‌తో న్యూయార్క్‌లోనే తలపడనుంది. అనంతరం 12న అమెరికాతో (న్యూయార్క్), 15న కెనడాతో (ఫ్లోరిడా) తన తర్వాతి మ్యాచులు ఆడనుంది.

**సెమీస్ పక్కా.. పాంటింగ్**

టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌కు చేరడం ఖాయమని ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్లు అభిప్రాయపడ్డారు. ఢిల్లీ క్యాపిటల్స్ కోచ్, ఆస్ట్రేలియా మాజీ ఆటగాడు రికీ పాంటింగ్‌తోపాటు టామ్ మూడీ, మాథ్యూ హేడెన్, ఆరోన్ ఫించ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఈసారి టీమిండియా సెమీస్ తప్పక చేరుతుందని చెప్పగలం. అలాగే భారత్‌తో పాటు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్, వెస్టిండీస్, పాకిస్థాన్ జట్లు కూడా సెమీస్ అవకాశాలు అధికంగా ఉన్నాయి. ఈ ఎక్స్‌పర్ట్స్ తాలూకు అంచనాకు సంబంధించిన వీడియోను స్టార్ స్పోర్ట్స్ తన అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా అభిమానులతో పంచుకుంది. దీంతో ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

# న్యూయార్క్‌లో టీమిండియా ప్రాక్టీస్ షురూ..!

## 5న నెదర్లాండ్‌తో మ్యాచ్..

టీ20 వరల్డ్ కప్ జూన్ 2న ప్రారంభం కానున్నది. భారత్ జట్టు తొలి మ్యాచ్‌ను ఐర్లాండ్ ఆడననున్నది. మ్యాచ్‌కు టీమిండియా న్యూయార్క్‌లో ప్రాక్టీస్ మొదలుపెట్టింది.

అమెరికాతో కలిసి వెస్టిండిస్ మెగా ఈవెంట్‌కు ఆతిథ్యం ఇస్తుండగా.. ఫైనల్ మ్యాచ్ జూన్ 29న జరుగనున్నది. ఇప్పటికే టీమిండియా ఆటగాళ్లు న్యూయార్క్‌కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా.. వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా సైతం న్యూయార్క్ చేరుకున్నాడు. భారత ఫాస్ట్ బౌలర్లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ ప్రాకిస్ట్‌కు సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టాలో అభిమానులతో షేర్ చేసుకున్నారు.



బుమ్రా ఇన్‌స్టాలో పెట్టిన పోస్టులో ఫాస్ట్ బౌలర్ అర్షదీప్ సింగ్, ఆల్ రౌండర్ అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, టీ20 నెంబర్ వన్ బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ ఉన్నారు. హార్దిక్ పెట్టిన పోస్ట్‌లో శుభ్‌మాన్ గిల్, దూబే, కోచ్ అక్షర్‌పటేల్‌తో పాటు కోచ్ ద్రవిడ్ ఉన్నారు. ఇదిలా ఉండగా.. గాయం కారణంగా 2022 నుంచి టీ20లకు దూరమైన బుమ్రా తిరిగి జట్టులో చేరాడు. బూమ్రా 2016, 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఆడాడు. మొత్తం పది మ్యాచుల్లో 22.54 సగటుతో 11 వికెట్లు కూల్చాడు. ఇటీవల ముగిసిన ఐపీఎల్‌తో పాటు గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఈ ఫాస్ట్ బౌలర్ అద్భుతంగా రాణించాడు.

ముంబయి ఇండియన్స్ 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు విజయాలతో చివరి స్థానంలో నిలిచినప్పటికీ.. ఆడిన 13 మ్యాచుల్లో 16.80 సగటుతో 20 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 21 పరుగులు ఇచ్చి ఐదు వికెట్లు అత్యుత్తమ గణాంకాలను నమోదు చేశాడు. టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన మూడో బౌలర్‌గా నిలిచాడు. మరో వైపు హార్దిక్ పాండ్యా ఫామ్ టీమిండియాను ఆందోళనకు గురి చేస్తున్నది. ఐపీఎల్‌లో బ్యాటింగ్, బౌలింగ్‌లో అద్భుతం చేయలేకపోయాడు. హార్దిక్ 13 ఇన్నింగ్స్‌ల్లో 216 పరుగులు చేశాడు.

బౌలింగ్‌లో 11 వికెట్లు తీయగలిగాడు. ఇక జూన్ 5న న్యూయార్క్ స్టేడియంలో ఐర్లాండ్‌తో భారత్ టీ20 ప్రపంచకప్ మొదలుపెట్టనున్నది. 9న చిరకాల ప్రత్యర్థి పాక్‌తో తలపడనున్నది. 12న అమెరికా, 15నతో ఆడనున్నది. టీమిండియా చివరిసారిగా 2013లో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని గెలిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఐసీసీ ట్రోఫీని గెలవలేకపోయింది. ఈ సారైనా కప్ కొట్టాలని అభిమానులు కోరుకుంటున్నారు.

# అనుష్కతో కలిసి డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేసిన విరాట్ కోహ్లీ.. పిక్స్ వైరల్

రెండు నెలలుగా క్రికెట్ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఐపీఎల్ 17వ సీజన్ గత ఆదివారం ముగిసిన విషయం తెలిసిందే. ఈ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్‌లో విజేతగా నిలిచింది.

ఇక ఐపీఎల్ సీజన్ ముగియడంతో పలువురు ఆటగాళ్లు రిలాక్స్ అవుతున్నారు. కొందరు మాత్రం టీ20 వరల్డ్ కప్ కోసం న్యూయార్క్‌లో వాలిపోయారు. అయితే టీమ్‌ఇండియా స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ మాత్రం న్యూయార్క్ వెళ్లలేదు. ప్రస్తుతం స్వదేశంలోనే ఉంటూ.. రిలాక్స్ అవుతున్నారు. తన విలువైన సమయాన్ని కుటుంబంతో గడుపుతున్నారు. ఇటీవలే రెండోసారి తండ్రైన కోహ్లీ ప్రస్తుతం ముంబైలో భార్య, పిల్లలతో టైమ్ స్పెండ్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే గత రాత్రి తన భార్య అనుష్క శర్మ తో కలిసి డిన్నర్ డేట్ కు వెళ్లారు. క్రికెటర్ జహీర్ ఖాన్, అతడి భార్య సాగరిక ఘట్గే, క్రికెట్ ప్రెజెంటర్ గౌరవ్ కపూర్, తదితరులతో కలిసి విరుష్క జంట డిన్నర్ డేట్‌ను ఎంజాయ్ చేసింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి.

మరోవైపు ఈ ఏడాది అయినా ఐసీసీ ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్న టీమిండియా మెగా టోర్నీకి ముందు ఏకైక వామప్ మ్యాచ్ ఆడనుంది. అయితే.. జూన్ 1న బంగ్లాదేశ్ తో జరిగే వామప్ మ్యాచ్‌కు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యే అవకాశమున్నట్లు వార్తలు వస్తున్న




విషయం తెలిసిందే. ఎందుకంటే..? మే 25 రోహిత్ శర్మతో కలిసి వెళ్లిన వాళ్లలో కోహ్లీ లేదు. ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో విరాట్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఎలిమినేటర్‌లోనే ఇంటిదారి పట్టింది. దాంతో, ఆ బాధ నుంచి విరాట్ ఇంకా తేరుకోలేదు. దాంతో, అతడు జట్టుతో కలిసేందుకు తనకు కొంత సమయం కావాలని భారత క్రికెట్ బోర్డును విరాట్ కోరాడట. అందుకు బీసీసీఐ కూడా అమోదం తెలిపినట్టు సమాచారం. ఈమధ్యే రెండోసారి తండ్రైన కోహ్లీ కుమారుడు 'అకాయ్'తో కొన్ని రోజులు గడిపి.. మే 30వ తేదీన జట్టుతో కలిసే అవకాశముంది.

# ఊదా రంగులోకి మారిపోయిన బుర్జ్ ఖలీఫా..

## కేకేఆర్ టీమ్‌కు ప్రత్యేక అభినందనలు

ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం దుబాయ్‌లోని బుర్జ్ ఖలీఫా . ప్రత్యేక సందర్భాల్లో ఈ కట్టడం ఎల్ఈడీ స్క్రీన్‌తో ప్రత్యేక థీమ్‌ను ప్రదర్శిస్తుంది. తాజాగా ఆదివారం ముగిసిన ఐపీఎల్ 17వ సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కేకేఆర్ జట్టుకు బుర్జ్ ఖలీఫా స్పెషల్‌గా కంగ్రాట్స్ చెప్పింది. కేకేఆర్ యజమాని షారుఖ్ ఖాన్ (%హ్రుష్ట =బన్ష్ర ఖ్రుఅ%) చిత్రం, జట్టు సభ్యుల చిత్రాలను బుర్జ్ ఖలీఫాపై ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎత్తైన కట్టడాన్ని మొత్తం ఊదా రంగుతో నింపేసి ఎల్ఈడీ స్క్రీన్‌తో ప్రత్యేక థీమ్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కేకేఆర్ టీమ్‌కు, షారుఖ్‌కు ప్రత్యేకంగా అభినందనలు అంటూ ప్రదర్శించారు. ఇందుకు సంబంధించిన వీడియోను కేకేఆర్ టీమ్ ఇన్‌స్టా వేదికగా షేర్ చేసింది. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. ఇది చూసిన క్రికెట్ అభిమానులు 'షారుఖ్ పవర్ అంటే ఇదీ..' అంటూ కామెంట్స్ చేస్తున్నారు. రెండు నెలలుగా క్రికెట్ ప్రేక్షకులను అలరించిన ఐపీఎల్ 17వ సీజన్ ముగిసింది. ఈ సీజన్‌లో పదేండ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ కోల్‌కతా నైట్‌రైడర్స్ ఐపీఎల్‌లో




విజేతగా నిలిచింది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన కేకేఆర్.. ఆదివారం చెన్నై వేదికగా ఏకపక్షంగా సాగిన ఫైనల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను చిత్తుచిత్తుగా ఓడించి ఈ లీగ్‌లో మూడోసారి కప్పు కొట్టింది. తుదిపోరులో సన్‌రైజర్స్‌ను 8 వికెట్ల తేడాతో ఓడించి అఖండ విజయం సాధించింది. సరిగ్గా పదేండ్ల తర్వాత ముచ్చటగా మూడోసారి ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది.

# ఐసీసీ ర్యాంకుల్లో దూసుకెళ్లిన భారత యువ క్రికెటర్లు

టీమ్ ప్రపంచ కప్ ముంగిట భారత క్రికెటర్లకు ఉత్సాహాన్ని ఇచ్చేలా ఐసీసీ ర్యాంకుల్లో ప్రతిభ చూపారు. భారత యువ క్రికెటర్లు అర్ష్ దీప్ సింగ్, అక్షర్ పటేల్ ఐసీసీ ర్యాంకుల్లో ముందుకొచ్చారు.

టీ-20 ఫార్మాట్ లో తాజాగా ఐసీసీ ర్యాంకులను ప్రకటించింది. అక్షర్ పటేల్ (660 పాయింట్లు) ఒక స్థానాన్ని మెరుగుపరుచుకుని మూడో ర్యాంకుకు చేరాడు. అర్ష్ దీప్ సింగ్ మూడు స్థానాలు పైకి ఎగబాకీ 16వ ర్యాంకును అందుకున్నాడు. ఈ జాబితాలో రవి బిష్ణోయ్ (659) ఐదో స్థానంలో ఉన్నాడు.

ఇక టీ-20 బ్యాటింగ్ విభాగంలో మాత్రం సూర్య కుమార్ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ప్రస్తుతం అతడు 861 పాయింట్లతో తొలి ర్యాంకులో నిలిచాడు. ఆ తరువాత ఇంగ్లాండ్ బ్యాటర్ ఫిల్ సాల్ట్ 788, రిజ్వాన్ 769, బాబర్ ఆజామ్ 761, మార్ క్రమ్ 733 టాప్ 5లో ఉన్నారు. భారత యువ ఆటగాడు యశస్వి జైస్వాల్ 714 ఒక స్థానాన్ని మెరుగుపరుచుకొని ఆరో ర్యాంకుకు చేరాడు. ఆల్ రౌండర్ల జాబితాలో టీమిండియా నుంచి



టాప్ 5లో ఎవ్వరూ కూడా లేకపోవడం గమనార్హం. శ్రీలంక క్రికెటర్ హసరంగ 228 టాప్ ర్యాంకర్. వరల్డ్ కప్ లో భారత జట్టు వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్య 185 ఒక్కడే ఆరో స్థానంలో నిలిచాడు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**